


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం 31 జనవరి 2026

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

పేజీలు - 08


## దొంగలు బాబోయ్..



# దొంగలు

### చింతకొమ్మదిన్నె మండలం మామిళ్లపల్లె జగనన్న కాలనీలో దొంగల బీభత్సం

### వరుస దొంగతనాలతో భయాందోళనలో కాలనీ వాసులు




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం పరిధిలోని కడప కార్పొరేషన్ ప్రాంతంలో ఉన్న మామిళ్లపల్లె జగనన్న కాలనీలో దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. గత కొద్ది రోజులుగా కాలనీలో వరుస దొంగతనాలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, సులభంగా లక్షలు సంపాదించాలనే దురుద్దేశంతో దొంగలు ఈ కాలనీని లక్ష్యంగా చేసుకున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారంలో దాదాపు 7 తులాల బంగారం దొంగలించబడిందని కాలనీ వాసులు చెబుతున్నారు. ఇటీవల గురువారం రోజున జగనన్న కాలనీ ప్లాట్ నెంబర్ 479లో నివాసం ఉంటున్న షేక్ షఫీ ఇంట్లో భారీ దొంగతనం జరిగింది. షేక్ షఫీ కుటుంబంతో కలిసి బేల్దారి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రోజు పనులు ముగించుకుని, శుక్రవారం సమీప బంధువుల ఇంట్లో శుభకార్యక్రమం ఉండటంతో అవసరమైన వస్తువులు తీసుకురావడానికి బజారుకు వెళ్లి రావడంలో ఆలస్యం అయ్యింది. ఇదే సమయంలో ఆయన ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు మూడు తులాల బంగారం, రూ. 10,000 నగదు, పది తులాల వెండి పట్టీలను అపహరించారు. బజారు పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన షఫీ కుటుంబ సభ్యులు ఇల్లంతా చెల్లాచెదురుగా ఉండటం, బీరువా పగలగొట్టబడి అందులోని బంగారం, నగదు, వెండి లేకపోవడం చూసి అవాక్కయ్యారు. ఎంతో కష్టపడి సంపాదించి దాచుకున్న ..మిగతా 2పేజీలో



# కథ, స్క్రీన్‌ప్లే..?

# బంధమా.. బంధనమా..!

### రైల్వేకోడూరు రాజకీయాల్లో అలజడి

### అసలు కథ రాజకీయమేనా

### శిఖండి పాత్ర పోషించింది ఎవరు?




**రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై ఒక మహిళ చేసిన లైంగిక ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. సెల్ఫీ వీడియోతో మొదలైన ఈ వివాదం, పోలీసు ఫిర్యాదులు, ప్రతి ఫిర్యాదులు, ముఖ్యమంత్రి వరకు వెళ్లిన అర్జీలతో మరింత సంక్లిష్టంగా మారింది. ఆరోపణలు ఎంత తీవ్రమైనా, వాటి వెనుక ఉన్న నిజానిజాలతో పాటు, ఈ వ్యవహారానికి రాజకీయ నేపథ్యం ఉందా అన్న ప్రశ్నలు కూడా ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైల్వేకోడూరు నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు కొత్త పుంతలు తొక్కాయి. వాటిని జీర్ణించుకోలేని కొందరు లోలోన ఉడికిపోతున్నారు. ఈ క్రమంలోనే వారు ఎమ్మెల్యేపై లైంగిక వేధింపుల ఆరోపణలు నెత్తికెత్తుకున్నారని, ఇందులో వ్యక్తిగత అంశాల కంటే రాజకీయ కారణాలే ఎక్కువగా ఉన్నాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రైల్వేకోడూరులో టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న ముక్కా రూపానందరెడ్డి తన రాజకీయ వ్యూహంలో భాగంగా అరవ శ్రీధర్‌ను జనసేనలోకి పంపించి టికెట్ ఇప్పించుకున్నారని. నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ సాగుతోంది.

గతంలో వైఎస్సార్సీపీలో ఉన్న రూపానందరెడ్డి టీడీపీ, జనసేన తోపాటు తన బంధుత్వం, అనుచర గణం సహకరించడంతో శ్రీధర్‌ను ఎన్నికల్లో సులువుగాగెలిపించుకున్నారు. ఎన్నికల తరువాత రూపానందరెడ్డి, అరవ శ్రీధర్ నియోజకవర్గంలో వేగంగా పట్టు సాదిస్తున్నారు. ప్రజల్లో చేరువవుతూ, సమస్యలపై స్పందిస్తూ, బలమైన నాయకులుగా ఎదుగుతున్నారని అనుచరులు అంటున్నారు. ఈ ఎదుగుదలే కొందరికి ఇబ్బందిగా మారిందా అన్న ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి.

#### ఆరోపణలు ఆయుధమయ్యాయా?

టీడీపీలో పాతకాలంగా ఉన్న నాయకులకు, అలాగే జనసేనలో మొదటి నుంచీ పనిచేసిన నేతలకు కొందరికి వీరి ఎదుగుదల నచ్చడం లేదన్న అభిప్రాయం బలంగా ఉంది. బయట నుంచి వచ్చి, తక్కువ కాలంలో ప్రభావం పెంచుకోవడం రాజకీయ అసంతృప్తికి దారి తీసిందా అన్నది కీలక చర్చాంశంగా మారింది. ఈ నేపథ్యంలోని లైంగిక ఆరోపణలు ఒక్కసారిగా బయటకు రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. వ్యక్తిగత వ్యవహారాన్ని రాజకీయంగా ఉపయోగించి ఎదుగుతున్న నాయకులను దెబ్బతీయాలన్న ప్రయత్నమా? అన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లో 2 లో

## సమస్యల పరిష్కారమే

# లక్ష్యం



### ప్రజా దర్బార్ తో నాయకులే ప్రజల చెంతకు

### ప్రతి సమస్యకు పరిష్కారం

### నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**వీరబల్లి, మేజర్‌న్యూస్:** సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమం కొనసాగుతుందని,రాజంపేటనియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు నియోజవర్గ పరిధిలోని వీరబల్లె నందు వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కరించే విధంగా అధికారులతో జగన్ మోహన్ రాజు మాట్లాడారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి,త్వరతిగతిన పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ క్షేత్రస్థాయిలో సమస్యలపై విచారణ జరిపి,తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధే విధంగా మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు.మండల వ్యాప్తంగా సాగు, త్రాగు నీటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు,డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.మండల కేంద్రంలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న తాహసిల్దార్ కార్యాలయం మరియు పశు వైద్యశాల కార్యాలయాలకు శాశ్వత భవనాలు తొందర్లోనే నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపాల్చేసి, ..మిగతా 2పేజీలో

## పైడికాలువలో చెన్నకేశవ స్వామి

# బ్రహ్మోత్సవాలు

### వేదమంత్రాలతో కుంభాభిషేక మహోత్సవ తొలి రోజు ఘనత

### హోమాలు, పారాయణాలతో భక్తిమయం అయిన హరి హర క్షేత్రం



**వల్లూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పైడికాలువ గ్రామంలోని హరి హర క్షేత్రంలో శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వాముల వారి వార్షిక బ్రహ్మోత్సవ కుంభాభిషేక మహోత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి, ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్చారణలతో మార్మోగింది, ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి, అనంతరం అష్టోత్తర కలశ స్థాపన, గోపూజ, స్థలదేవత ప్రార్థన, యాగమంటప ప్రవేశం, మహాసంకల్పం, పుణ్యాహవచనం, దేవానంది మాతృక పూజ, అంకురార్పణం, ధ్వజారోహణం, ధ్వజబలి వంటి పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ..మిగతా 2పేజీలో

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



నాశనం చేశాడని చమర్తి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

**సాయి రామ ఎంటర్‌ప్రైజెస్ ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి**



**కడప, మేజర్‌న్యూస్:** రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సాయి రామ ఎంటర్ ప్రైజెస్ ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కడపలోని సాయి రామ ఎంటర్‌ప్రైజెస్ ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లో డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తూ వాహనదారులకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వాహనాలలో ప్రయాణించే సమయంలో సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి అవసరమైన పత్రాలు వెంట తీసుకెళ్లాలని సూచించారు. వాహనాలు కండీషన్‌లో ఉన్నప్పుడే డ్రైవింగ్ చేయాలని, వేగ నియంత్రణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగించడం, నిద్రలేమితో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరారు. అనంతరం వాహనదారులతో రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో టెస్టింగ్ స్టేషన్ సిబ్బంది, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు వీడదాం.. కుష్టును తరిమికొడదాం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అపోహలు వీడదాం, కుష్టును తరిమికొడదామని వైద్యధికారి డాక్టర్ జి. మధుకుమార్ తెలిపారు. శుక్రవారం సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పట్టణంలోని వాజ్ పేయ్ నగర్ స్లమ్ నందు ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా 'స్పర్శ' అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ జి. మధుకుమార్ మాట్లాడుతూ వివక్షతను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అని తెలిపారు. సకాలంలో గుర్తిస్తే కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుందని, ప్రజలు అపోహలు వీడి అవగాహన పెంచుకోవాలని సూచించారు. డిపిఎంఓ శివశంకరయ్య మాట్లాడుతూ కృష్టు వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్త లను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులు జనవరి 30నుండి ఫిబ్రవరి 13వరకు అన్ని సచివాలయాల పరిధిలో జరుగుతాయని తెలిపారు. మీ శరీరం ఎటువంటి మచ్చలు, పొడలు ఉన్న వెంటనే మీ సచివాలయం ఏఎన్ఎం, ఆశా లకు చూపించాలన్నారు. సిర్డ్స్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రారంభ దశలోనే గుర్తించి ఎండిటి మందులు వాడటం వల్ల అంగవైకల్యం నివారించి వచ్చు అన్నారు. కావున ప్రతి ఒక్కరు వ్యాధి పట్ల అవగాహన పొంది కృష్టు రహిత సమాజం కొరకు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సెక్రటరీ శిల్పలత ఆశా తులసి మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కథ,స్క్రీన్ ప్లే బంధమా... బంధనమా?

(మొదటి పేజీ తరువాయి)

జోరుగా వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే మీద వచ్చిన ఆరోపణలను ప్రతిపక్షం రాజకీయంగా క్యాష్ చేసుకోవాలని చూస్తోందన్న వాదన కూడా వినిపిస్తోంది. ఒక నియోజకవర్గానికి పరిమితమైన అంశాన్ని రాష్ట్రవ్యాప్తంగా చర్చకు తేవడం వెనుక రాజకీయ లాభనష్టాల లెక్కలున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆరోపణలు, ప్రతి ఆరోపణలు న్యాయ ప్రక్రియలో తేలాల్సినవే. కానీ ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం చూస్తే, ఇది కేవలం వ్యక్తిగత వివాదంగా కాకుండా పూర్తిగా రాజకీయ రంగు పులుముకున్న వ్యవహారంగా మారినట్లు కనిపిస్తోంది.

### కూటమిలో కట్టప్పల పనేనా?

రైల్వే కోడూరు కూటమి పార్టీలో బయటకి మంచిగా కనిపిస్తూనే ఎమ్మెల్యే మరియు ఒక మహిళ వ్యవహారాన్ని చక్కగా వినియోగించుకొని కొందరు కూటమి నాయకులే ప్రతిపక్ష పార్టీ కంటే అధికంగా కట్టప్పల అవతారం ఎత్తి రాజకీయ లబ్ధి కోసం వ్యక్తిగత వ్యవహారాలను రాజకీయ వ్యవహారాలుగా మార్చి శిఖండి అవతారం ఎత్తి, లోలోపల అటు రైల్వేకోడూరు ఇంచార్జ్ రూపానంద రెడ్డి టార్గెట్ గా పని చేస్తున్నట్లు జోరుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఎన్నో ఏళ్లుగా వైసీపీకి కంచుకోటగా ఉన్న రైల్వేకోడూరులో 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించడం, అటు తర్వాత వేగంగా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ప్రజల్లోకి దూసుకుపోతుండడంతో ఎమ్మెల్యే రూపంలో ఆయన వ్యతిరేకులకు అంది వచ్చిన అవకాశాన్ని భారీగానే కూటమిలోని కొందరు శిఖండిలు సద్వినియోగం చేసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే వైయస్ఆర్సీపీ పార్టీ ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్న మహిళ వెనుక తాము లేమని తప్పు చేసిన ఎమ్మెల్యేని అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము కానీ తమకు ఇలాంటి నక్కజిత్తుల పనులు చేతకావని బహిరంగంగానే ప్రకటించారు. అయితే రైల్వే కోడూరు ఇన్చార్జి రూపానంద రెడ్డికి ఎమ్మెల్యే శిష్యుడు కాబట్టి అతని వ్యక్తిగత వ్యవహారాలు కూడా కుటమి పార్టీకి చుట్టడంతో పాటు ఇదే అవకాశంగా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డిని రాజకీయంగా బలహీనపరిచేందుకే కొందరు కూటమి పార్టీ కట్టప్పలు కంకణం కట్టుకుని అదే పనిగా చాలామందికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి కథ స్క్రీన్ ప్లే డైరెక్షన్ అందిస్తున్నారని వార్తల గుప్పుమంటున్నాయి. ఎమ్మెల్యే వ్యవహారంలో తప్పు ఎవరిదైనా వారికి శిక్ష పడడం ఎవరు కాదనరు. అయితే ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న వారు ఎవరైనా శిక్షార్హులే. మరి వ్యక్తిగత వ్యవహారాలు వారికి సంబంధించిన సంబంధాలపై ఇతర వ్యక్తులను టార్గెట్ చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తే మాత్రం భవిష్యత్తులో అలాంటి అవకాశవాదులకు మాత్రం బంగపాటు తప్పదని పలువురు తెలియజేస్తున్నారు. ఎమ్మెల్యే బాధితురాలుగా ఆరోపణలు చేస్తున్న మహిళ కూడా తనకు న్యాయం చేయాలని, ఎమ్మెల్యే తనను మోసం చేశాడని కోరుతుంది కానీ ఎక్కడ తెలుగుదేశం పార్టీపై గాని, ఇన్చార్జి పైకాని ఆరోపణలు చేయలేదంటే ఈ వ్యవహారం అంతా కేవలం ఎమ్మెల్యే బాధిత మహిళ మధ్య జరిగింది తప్ప ఇందులో రాజకీయ పార్టీలకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టంగా అర్థమవుతుందని పలువురు తెలియజేస్తున్నారు. అయితే అవకాశం దొరికితే రాజకీయంగా ఎలాగైనా వ్యవహరించే అత్యుత్సాహపరులకు మాత్రం ఈ వ్యవహారంలో బంగపాటు తప్పదనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. మొత్తానికి ఎమ్మెల్యే వ్యవహారంతో సొంత ఇంటికే నిప్పు పెట్టుకునేందుకు కొందరు నాయకులు వ్యవహరిస్తున్న తీరు పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరి కోడూరు వ్యవహారంలో ఎవరిది తప్పో ఎవరిది ఒప్పో అతి త్వరలోనే తేలనుంది. రైల్వే కోడూరు ప్రజలకు కూడా ఎమ్మెల్యే వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంతో, ఎవరి పరిధి ఎంతో, ఇన్నాళ్లు సదరు మహిళకు అండదండలు అందిస్తున్నది ఎవరో, మొదటినుండి ప్రతి విషయాన్ని వీడియో రికార్డింగ్ చేసేలా ప్రోత్సహించింది ఎవరో, కొందరు వ్యక్తులతో కలిసి ఎవరు ఈ వ్యవహారాన్ని పార్టీకి చుట్టేందుకు ప్రయత్నించారు అన్ని అతి త్వరలోనే బయటకు రానున్నాయి. మొత్తానికి ఎమ్మెల్యే వ్యక్తిగత వ్యవహారాలు కూటమి పార్టీ లోని కొందరికి అవకాశంగా మారగా, ప్రతిపక్షానికి ఆయుధంగా మారింది. పార్టీని భ్రష్టు పట్టించేలా వ్యవహరిస్తున్న పరిస్థితులపై ఇప్పటికే అధిష్టానం కూడా లోతుగా అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం.

## దొంగలు బాబోయ్ దొంగలు

(మొదటి పేజీ తరువాయి)

విలువైన వస్తువులు పోవడంతో కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు. ఈ కాలనీలో ఇది మొదటిసారి కాదని, నిత్యం ఎక్కడో ఒకచోట దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా జూదం, మద్యం, వ్యభిచారం వంటి అసాంఘిక కార్యకలాపాలు కూడా పెరిగిపోయాయని ఆరోపిస్తున్నారు. దీంతో ఇల్లు తాళం వేసి బయటకు వెళ్లాలంటేనే భయం వేస్తోందని, కూలీ పనులు చేస్తూ జీవనం సాగించే పేద ప్రజలు సొంత ఇళ్లను వదిలి బయట బాడుగలు కట్టుకునే పరిస్థితి కూడా లేదని వారు వాపోతున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, కాలనీలో పోలీస్ గస్తీ పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**తహసిల్దార్ శోభన్ బాబుకు ఎస్టియు వినతి**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శోభన్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు శివరామిరెడ్డి మాట్లాడుతూ 11వ పిఆర్సి గడువు పూర్తయి 30 నెలలు గడిచిన పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. పిఆర్సి అమలు ఆలస్యం అవుతున్న సందర్భంలో 30 శాతం మధ్యంతర మృతి మంజూరు చేయాలని కోరుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పెడచెవన పెడుతుందని మండిపడ్డారు. పదవి విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించవలసిన గ్రాటివిటీ ఈఎల్ఎన్ కాస్మెంట్ బిల్లులు 2024 నుండి పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని చాలా సంవత్సరాలుగా కోరుతున్నప్పటికీ ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చక్రపాణి, ఆర్థిక కార్యదర్శి షేక్షావల్లి, జిల్లా కౌన్సిలర్లు ప్రతాపరెడ్డి, మహేశ్వర్ రెడ్డి ,మస్తాన్ వల్లి, ఎర్రగుంట్ల రీజియన్ కన్వీనర్ ఓబులేసు, మండల శాఖ కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పైడికాలువలో చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించారు, అనంతరం సైవ అస్త్ర, వైష్ణవ అస్త్ర, అష్టాక్షరి, ద్వాదశ పూజలు, సౌదర్శన త్వరణ కార్యక్రమాలు నిర్వహించారు. పంచాగ్ని విధానంలో అగ్ని జననం చేసి అఘోర రుద్ర, సుదర్శన పారాయణాలు, లలితా సహస్రనామం, లక్ష్మీ, విష్ణు సహస్రనామ పారాయణాలు చేశారు, సహస్రమోదక ఆధర్వణ శీర్ష అనంత నాగ విజయ గణపతి హోమం, నక్షత్ర, నవగ్రహ, లక్ష్మీ నరసింహ సమ్మేళన హోమం, మహామృత్యుంజయ ఆయుష్య హోమం, శత రుద్ర సహిత ఏకాదశి రుద్ర పారాయణాలు ఘనంగా నిర్వహించారు, పూర్ణాహుతితో పాటు వేదశీర్వచనాలతో ఉదయపు కార్యక్రమాలు ముగిశాయి, మధ్యాహ్నం హోమాల అనంతరం శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామివారి చెక్కభజన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది, సాయంత్రం 4 గంటలకు వేద పారాయణం, చండీ పారాయణం, వాస్తు హోమం, వాస్తు పర్యగ్నీకరణం, రాక్షసఘ్న హోమం, దిగ్బలి, వేద స్వస్తి నిర్వహించి మహా మంగళహారతులతో కార్యక్రమాలు ముగించారు, అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాన్ని పంపిణీ చేశారు, కార్యక్రమాలను దేవస్థానం ప్రధాన అర్చకులు పూజ్య శ్రీ హరి నారాయణ స్వామి పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ వర్గాలు తెలిపారు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు..

## పాస్ పోర్ట్ పోయినది

**విరూపాక్షపురం ఉమామహేశ్వరి భర్త విరూపాక్షపురం ఉత్తేజ్ రెడ్డివారిపల్లె, కేశపురం గ్రామం మరియు పోస్ట్ చిన్నమండెం మండలం అన్నమయ్య జిల్లా, ఏ.పి. విరూపాక్షపురం ఉమామహేశ్వరి అని పేరు గల పాస్ పోర్ట్ నెంబర్ S6238701 గల పాస్ పోర్ట్ చిన్నమండెం రెడ్డివారిపల్లె నుంచి చిన్నమండెం బస్టాండుకు వస్తుండగా నా పాస్ పోర్ట్ పోయినది. ఎవరికి అయిన పాస్ పోర్టు దొరికినచో ఈ క్రింది నెంబరు కు తెలియజేయగలరు. ఫోన్ నెం. 8919165109.**

# కృష్ఠ వ్యాధి పై అవగాహనా కార్యక్రమం




సుండుపల్లె మేజర్ న్యూస్ : సుండుపల్లె మండలం రాయవరం పీహెచ్ సి పరిధి లోని మడితాడు నందు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా లేప్రోజీ పై డా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా కల్పించారు డాక్టర్ మాట్లాడుతూ చర్మం పై స్పర్శ లేని మచ్చులు, ముఖం చెవులు, ఎద పై బూడిపలు కనురెప్పలు రాలి పోవడం, ముక్కు దూలం అణిగి పోవడం,, చెప్పులు జారీ పోవడం, పాదాలు మరియు చేతులలో పుండ్లు రావడం. ఈ లక్షణాలు ఉంటే లేప్రోజీ గా అనుమానించావచ్చు. కావున ఈ. లక్షణాలు ఉన్నవాళ్లు జబ్బు నిర్ధారణ అయితే ఉచితంగా గా మందులు ఇవ్వబడును. 12 నెలలు మందులు వాడితే పూర్తిగా నయము అవుతుంది. లేని చో అంగవైకల్యం వస్తుంది. మరియు హెచ్ ఐ వి పై అవగాహనా కల్పించారు. ఈ ప్రోగ్రాము నందు ఎంపీహెఈఓ వీరనారాయణ మరియు యచ్ ఐ వి పై డి ఆర్ పి. అవగాహన కల్పించారు. సి హెచ్ ఓ లు, ఏ ఎన్ ఓ లు, ఆశాలు పాల్గొన్నారు.

# జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

## ఇతర ప్రాంతాలకు వలసలు నివారించాలి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




కలకడ మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లా నుంచి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు నివారించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా అధ్యక్షుడు మాదరాజు గంగాధర్ కోరారు. శుక్రవారం విజయవాడ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా అధ్యక్షుడు మాదరాజు గంగాధర్, జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివ, గంగాధర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను రాష్ట్ర సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, పని భద్రత లేకుండా కార్మికులను పని చేయిస్తున్నారని, కార్మిక సంక్షేమ చట్టాలు ఉల్లంఘించబడుతున్నాయని తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులను పెంచి, కార్మికులకు పనిభారం తగ్గించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, హమాలీలు, ఆటో కార్మికులు తదితర వర్గాల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలని, మున్సిపల్ డైలీ వేజెస్ పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని సమావేశంలో తెలిపారు

# ఎంపీ వై యస్ అవినాష్ రెడ్డిని కలిసి సత్కారం చేసిన యూత్ నాయకులు



దువ్వూరు, మేజర్ న్యూస్ : మైదుకూరు నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూర్ భాషా దూదేకుల సంఘం అధ్యక్షులుగా దుర్గం శివ నాగేంద్ర ను ఎంపిక చేసినందుకు కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిని నూర్ భాషా సంఘం అధ్యక్షులు శివ నాగేంద్ర, మైదుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి లు ఘనంగా సత్కరించారు. శుక్రవారం పులివెందులలోని ఎంపీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డిని శివ నాగేంద్ర, చంద్ర ఓబులరెడ్డిలు పుష్ప గుచ్చం అందించి, శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరారు. రాబోయే ఎన్నికల్లో మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గెలుపు ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు.

# మేనిఫెస్టో హామీలకు దిక్కెక్కడ? ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆగ్రహం



పుల్లంపేట మేజర్ న్యూస్: ఎస్ టి యు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు STU పుల్లంపేట మండలశాఖ శుక్రవారం గౌరవ పుల్లంపేట తహసిల్దార్ పుల్లారెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం దశల వారి పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందని ఇందులో భాగంగా శాఖ పుల్లంపేట నాయకులు మాట్లాతూ జీవన వ్యయం నిరంతరం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, మా న్యాయమైన డిమాండ్ల అమలు అత్యవసరమైంది అని అన్నారు. మా న్యాయమైన క్రింది డిమాండ్లను వెంటనే అమలు చేయాలని అన్నారు. వెంటనే 12వ వేతన సవరణ సంఘంను ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి మంజూరు చేయాలి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు పే స్లిప్పులో చూపించి వెంటనే చెల్లించాలి. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వ మెమో నెం.57 మేరకు 2004 సెప్టెంబర్బ 1కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసులు మరియు ఇతర శాఖల ఉద్యోగులకు శ్రానూ తక్షణమే అమలు చేయాలి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఉద్యోగ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌకర్యాలు చెల్లించాలి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన నాలుగు డిఏలను వెంటనే మంజూరు చేయాలి. పై అంశాలన్నీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జీవన భద్రతకు సంబంధించినవిగా ఉండటంతో, వీటిపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాము అని అన్నారు. ఈ వినతిని సంబంధిత ఉన్నతాధికారులు మరియు ప్రభుత్వానికి పంపించి, మా సమస్యల పరిష్కారానికి సహకరించగలరని ఆశిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ రాష్ట్ర నాయకులు బి.నరేంద్రనాథ్, జిపి హైమావతి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి డి. హరినాథ్, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు ఈ. దేవదాస్, మండల ప్రధాన కార్యదర్శి వి. సిద్ధయ్య, జిల్లా కౌన్సిలర్ ఎం. శ్రీను గౌరవాధ్యక్షులు బాల నరసింహులు, ఉపాధ్యక్షులు నయీమ్, కృష్ణయ్య మండల నాయకులు జె. జనార్ధన్, బుజ్జి బాబు పాల్గొన్నారు.

# రాత్రి పగలు తేడా లేకుండా కోతుల బెడద



చిట్వేలి మేజర్ న్యూస్ : రోజురోజుకు కోతుల బెడద తారా స్థాయికి చేరింది. రాత్రి పగలు తేడా లేకుండా కరెంటు తీగలపై ఊగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించడంతో పాటు ఏ కరెంటు తీగ తెగి కింద పడ్డ ఎంత ప్రమాదం జరుగుతుందో ఆలోచించేందుకే భయమేస్తుందని. ప్రజలు బబ్బెలు ఎత్తుతున్నారు. గ్రామపంచాయతీ జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేక నిధులు విడుదల చేసి కోతుల బెడద నుండి ఉపశమనం కల్పించాలని చిట్వేలి పట్టణ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. కరెంటు వైర్లు సమస్య తలెత్తినప్పుడల్లా ప్రజలు విద్యుత్ శాఖ అధికారులను ఇబ్బందులు పెట్టే పరిస్థితి ఏర్పడింది. ఆ తీగలపై వేలాడుతూ ఏ ఒక్క కరెంటు తీగ ప్రధాన రహదారి పొడవున ఉన్న వాహనాల పైన నడిచి వెళ్లే మనిషి పైన పడితే ఏం జరుగుతుంది కాస్త ఆలోచించి అధికారులు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో కూడా చిట్వేలి గ్రామపంచాయతీ కోతులను పట్టించినట్లు పంచాయతీ వారు చెబుతున్నారు. కానీ ఈ సమస్య ఇలాగే వదిలేస్తే ఇది ప్రజలకు ఇబ్బందికరంగా మారే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# టిడిపి పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి



చిట్వేలి మేజర్ న్యూస్ : దేశానికి గర్వించదగ్గ వ్యక్తి మహాత్మా గాంధీ వర్ధంతిని జరుపుకోవడం భారతజాతి బిడ్డలుగా మన అందరికీ గర్వకారణమని. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథం నాయుడు, చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, టిడిపి మాజీ మండల ప్రెసిడెంట్ లారీ సుబ్బరాయుడు, పారిశ్రామికవేత్త టిడిపి సీనియర్ నాయకులు మాచినేని విశ్వేశ్వర్ నాయుడు, అన్నారు. శుక్రవారం, చిట్వేలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, పేరులోనే నిజాయితీ దేశం కోసం పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి ఆయనను స్మరించుకుంటూ వర్ధంతిని జరుపుకోవాలని భారత దేశ పౌరులుగా మనందరికీ గర్వకారణం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వెంకటేష్ రాజు, సుబ్బరాజు, పెరుగు వెంకటసుబ్బయ్య, తుంగ చంద్రశేఖర్, ఆవులకుంట్ల సుబ్రహ్మణ్యం, అద్భుత కుమార్, రాయపు చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# వరదలు వచ్చినప్పుడల్లా ఇదే పరిస్థితి

## చిన్న పాటి బ్రిడ్జి నిర్మాణానికి నోచుకోని ప్రధాన రహదారి



చిట్వేలి మేజర్ న్యూస్ : వర్షాలు పడినప్పుడల్లా ఈ ప్రధాన రహదారి వరద ప్రభావంతో ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న విషయం ఇప్పటికి మారిన ప్రభుత్వాలు అన్నిటికీ తెలిసింది. కానీ వరదలు వచ్చినప్పుడు ప్రజలు ఆ విధంగా వంకను దాటలేక ఇక్కట్లు పడుతూ కొందరు వాహనాలు కొట్టుకుపోయిన అన్న కథనాలు వినపడిన ఏమి పట్టనట్లు ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి అన్న తీరు బట్టబయలవుతున్నాయి. ఇది ఎక్కడో కాదు తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, చిట్వేలి మండల సమీపన చిట్వేలి, రాపూ రూ, ప్రధాన రహదారి రాజు కుంట క్రాస్ రోడ్ వద్ద ఉన్న చెరువు అలుగు వంక పరిస్థితి దశాబ్దాల నుండి వర్షాలు పడినప్పుడల్లా హడావుడి తప్ప చేసిందేమీ లేదని ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు అనడమే కాక ఆ సమస్య తలెత్తినప్పుడు అటువైపు వెళ్లే ప్రయాణికులు చాలామంది బస్సులు వెళ్లక వారి సొంత వాహనాలలో వెళ్లేందుకు వీలు లేకపోవడంతో వర్షాలు పడే సమయంలో భోజనానికి కూడా ఇబ్బందులు పడ్డ పరిస్థితులు ఎన్నో ఉన్నాయి. ఈ నేపథ్యంలో చర్యలు తీసుకోవలసిన ప్రభుత్వాలు వర్షాలు తగ్గిన వెంటనే పడిన గుంతలను మట్టితో పూడ్చడం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడం వదిలేయడం మరలా వర్షాలు పడినప్పుడు జిల్లా స్థాయి అధికారులు వచ్చి పరిశీలించడం సూచిక బోర్డులు పెట్టడం జాగ్రత్తలు సూచించడం తప్ప శాశ్వత పరిష్కారం చిన్నపాటి వంతెన నిర్మాణం చేపట్టే విషయంలో నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి కరువయ్యా అన్న మాటలు వినపడుతున్నాయి. అప్పటి ప్రభుత్వాల నుండి ఇప్పటి ప్రభుత్వాల వరకు ఆ సమస్య అలాగే ఉంది చెరువు అలుగు వంక పై చిన్నపాటి వంతెన ఏర్పాటు చేస్తే మరెప్పుడే కానీ ఆ ప్రాంతంలో సమస్య తలెత్తే పరిస్థితి ఉండదు. ఆర్ అండ్ బి అధికారులకు పరిస్థితులన్నీ తెలుసు తాత్కాలిక మరమ్మత్తులు తప్ప శాశ్వతం మరమ్మతులపై దృష్టి పెడితే ఆ శాఖపై కూడా ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆ సమస్యను చూసినవారు అనుభవించిన వారు ఆకలి అయినప్పుడు అన్నం దొరక్క అక్కడ ఇరుక్కుపోయిన ప్రయాణికులు ఆవేదన ఇలా ఉంది. దీనిపై ఇకనైనా ప్రభుత్వం ఆర్ అండ్ బి ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి వంతెన నిర్మాణం రాబోవు వర్షాకాలం లోపల చేపడితే అందరికీ మంచి జరుగుతుందని ఆ ప్రాంత ప్రజలు ప్రయాణికులు సమస్యలు తలెత్తినప్పుడు ఇబ్బందులు పడ్డ ప్రజలు కోరుతున్నారు.

## మెనూ పాటించకపోతే సహించేది లేదు

**సాంఘిక సంక్షేమ హాస్టళ్ల తనిఖీలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన, మెనూ పాటించక పోయిన పహించేది లేదని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హెచ్చరించారు. నగరంలోని మరియాపురం, శంకరాపురం ప్రాంతాల్లో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ నెం-1, నెం-2లను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గదుల పరిశుభ్రత, పడకలు, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, కనీస సౌకర్యాల విషయంలోనైనా రాజీ పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం చేస్తే అది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని తీవ్రంగా విమర్శించారు. వంటగదుల పరిశుభ్రత, ముడిసరకుల నాణ్యత, భోజనం వడ్డించే విధానంలో ఎక్కడైనా లోపాలు ఉంటే సంబంధిత అధికారులపై బాధ్యత నిర్ణయించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులతో నేరుగా మీ ఆరోగ్యం,భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడదు. చిన్న సమస్య అయినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని విద్యార్థులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖలోని కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థులు నష్టపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. ప్రభుత్వం కేటాయిస్తున్న ప్రతి రూపాయి విద్యార్థుల సంక్షేమానికే ఖర్చువ్వాల్సిందేనని, అవినీతి, అలసత్వం, బాధ్యతాహీనతకు చోటు లేదని స్పష్టం చేసారు.

## పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

**మండల పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మయ్య**



ఖాజీపేట, మేజర్‌న్యూస్: పశు వైద్య శిబిరాలను పోషకలు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మయ్య అన్నారు. మండల పరిధిలోని రావులపల్లెలో శుక్రవారం పశు వైద్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు లక్ష్మయ్య మాట్లాడుతూ పోషకులు పాటించాల్సిన మెళకువలను వివరించారు. పశు పోషకుల సందేశాలను నివృత్తి చేశారు. అనంతరం గేదెలు, దూడలు, గొర్రెలకు అవసరమైన పరీక్షలు చేశారు. తదనంతరం పాడి రైతులకు లివర్ టానిక్, ఖనిజ లవణ మిశ్రమ దా ణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య, పశు ఆరోగ్య సహాయకుడు శ్రీనివాసులు, హేమంత్ రాజ్, మనోజ్, అంజత్ అలీ, సురేంద్ర, సుచిత్ర, జ్యోతి, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

### ఆర్యవైశ్య జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రవికుమార్

### మహాత్మా గాంధీకి నివాళులర్పించిన ఆర్యవైశ్య సంక్షేమ సేవ సంఘం జర్నలిస్టులు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రవికుమార్ జిల్లా కోఆర్డినేటర్ సుభాష్ కుమార్ 10టీవీ సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు పితామహుడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకల సందర్భంగా శుక్రవారం మైదుకూరు రోడ్డులోని కాంస్య విగ్రహానికి ఘనంగా పూలమాలలేసి నివాళులర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ నినాదాలు చేశారు అనంతరం నాటి గాంధీజీ ప్రాణ త్యాగఫలమే నేడు బ్రిటిష్ పరిపాల నుంచి విముక్తి చెంది స్వతంత్రంగా జీవిస్తున్నామంటే ఆయన ప్రాణ తాగ ఫలితమే ఎందుకు నిదర్శనం అన్నారు. మహాత్మా గాంధీ సత్యం, అహింస సిద్ధాంతాలతో బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన జాతిపిత అని గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించిన ఆయన, దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాడి, భారత్‌కు తిరిగొచ్చాక సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, ఉప్పు సత్యాగ్రహం (దండి యాత్ర) వంటి ఉద్యమాల ద్వారా ప్రజలను ఉత్తేజపరిచారు అన్నారు. నాడు గాంధీజీ ఆశయాలని నేడు ప్రతి ఒక్కరు పాటించడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు బాలాజీ గ్రూప్స్ ఎండి కెవి సుబ్బారావు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రవికుమార్ జిల్లా కోఆర్డినేటర్లు కొండపల్లి సుభాష్ చీదెళ్ల సుబ్బారావు, ఈనాడు ప్రసాద్ ,మీసేవ ప్రసాద్ ఆర్యవైశ్య భర్తగా సంఘం మాజీ కమిటీ సభ్యులు వనిత క్లబ్ వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు కూల్చిన వారిపై చర్యలు తప్పవు

**చౌకబారు రాజకీయాలు చేస్తే సహించేది లేదు**

**కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు శ్రీనివాసరెడ్డి**




**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ఎర్రముక్కపల్లిలో దౌర్జన్యంగా ఇండ్లు కూల్చడం తప్పని, స్థలం ఆక్రమణ చేయడం మరో తప్పని, బాధ్యులైన వారిపై పోలీసుల చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్‌లోని వారి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ఐదేళ్లు భూ అక్రమాలు, భూ దందాలు విచ్చలవిడిగా కొనసాగాయని, అదే సంస్కృతి కొనసాగించాలని చూస్తున్నారని అన్నారు. ఎవ్వరికి ఎటువంటి నష్టం, కష్టం చెయ్యలేం, చెయ్యబోమని స్పష్టం చేశారు. ఇద్దరి మధ్య వివాదం ఉంటే పరిష్కారానికి ఇటువంటి విధానాలు అవలంబించడం సరికాదని, దౌర్జన్యంగా ఇండ్లు కూల్చేయడాన్ని తప్పు పట్టారు. భూ సమస్యలు పోలీసులు పరిష్కరించకూడదు కనుక కోర్టులో పరిష్కరించుకోవాలని, మాపై రుద్ది, చౌకబారు రాజకీయాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. కలెక్టర్, ఎస్పీ తక్షణం ఇల్లు కూల్చివేత పై విచారణ జరిపి, కారకులపై, మాపై మాట్లాడిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. పటాసులు పేల్చొద్దు పటాసుల వినియోగం కార్యక్రమాల్లో తప్పనిసరిగా మారిందని, వినియోగం వల్ల ప్రమాదాలు, కాలుష్యం దృష్టిలో ఉంచుకొని బాణాసంచా వినియోగాన్ని నిషేధించడం జరిగిందని, నాయకులు, కార్యకర్తలు ఆ దిశగా కార్యక్రమాలు జరపాలన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాల నిఘా



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు శుక్రవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, జూదం, తదితర అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహించారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. మార్కెట్ యార్డ్, అల్మాస్ పేట,వక్కల పేట, సంగం పేట, బిస్మిల్లా నగర్, గౌస్ నగర్,రిజ్వా మసీదు, సాయి పేట, నకాష్, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో జల్లెడ పట్టారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని నగరపాలక సంస్థ ప్రాంగణం నందు ఉన్న గాంధీ విగ్రహానికి నగర మేయర్ పాక సురేష్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చూపిన సత్యం, త్యాగం,అహింసా, మార్గాలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ ప్రజాసేవ లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సెక్రటరీ నరసారెడ్డి , మేనేజర్ భాస్కర్ గౌడ్ , కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ బిసి నాయకులు వాసు, తదితరులు పాల్గొన్నారు.

## అపోహాలు వీడదాం.. కుష్టును తరిమికొడదాం

### చెన్నూరులో 'స్పర్శ' అవగాహన కార్యక్రమం

**చెన్నూరు మేజర్‌న్యూస్:** ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'స్పర్శ' అవగాహన కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది,రీజినల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక వైద్యులతో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స ప్రారంభిస్తే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి పై ప్రజల్లో ఉన్న అపోహలను విడనాడి సరైన అవగాహన పెంచుకోవాలని సూచించారు.వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని,కుష్టు వ్యాధిగ్రస్తులను వివక్షకు గురిచేయరాదని చెప్పారు.అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు వినయ్ కుమార్ రెడ్డి,రాజశేఖర్, వెంకటసుబ్బయ్య,సాయి చందన, హెచ్ఎస్ సుబ్బరామయ్య, షణ్ముగాం,మోహన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ వెంకట రమణ, హెచ్ఈ లక్ష్మీదేవి,వర్ధమ్మ, వెంకటమ్మ,హౌస్ సర్జన్స్,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.



# మధ్యంతర భృతిని వెంటనే మంజూరు చేయాలి

## - ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన డిమాండ్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఎస్టియు రాష్ట్ర సంఘ పిలుపు మేరకు ఉద్యమ కార్యచరణలో భాగంగా నేడు స్థానిక మదనపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ఉపాధ్యాయులు,ఎస్టీయు నాయకులు నిరసన తెలియజేసి మెమోరండం (వినతి పత్రం) సమర్పించారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఎస్టియు ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన మాట్లాడుతూ 11వ పిఆర్సి గడువు పూర్తయి 30 నెలలు గడిచిన 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించకపోవడం దారుణమన్నారు.2023 జూలై నుండి అమలు కావలసిన పీఆర్సి ఆలస్యం అవుతున్నందున పెరిగిన ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి (ఐ.ఆర్) మంజూరు చేయాలన్నారు.2024 జనవరి నుండి నాలుగు విడతల డిఏ మంజూరు చేయవలసి ఉండగా కేవలం ఒక డిఏతో సరిపెట్టడం దారుణమన్నారు.పదవీ విరమణ అనంతరం ఎన్నో ఆశలు పెట్టుకున్న పెన్షనర్ల ఆశలు అడియాసలు చేస్తూ పెన్షన్ సౌలభ్యాలు సకాలంలో చెల్లించడం లేదన్నారు.రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న ఈ.ఎల్.ఎన్ కాష్ మెంట్ బిల్లులు వెంటనే జమ చేయాలన్నారు.సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానము అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మేము 57 ఇప్పటికే చాలా రాష్ట్రాలు అమలు చేసినప్పటికీ మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు గోపాల్ నాయక్,నాగ మోహన్ రెడ్డి,గిరిధర్ నాయక్,నరసింహులు,అశోక్, రెడ్డెప్పరెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి, హరినాథ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

## రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు



సిద్ధవటం మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలంలోని మాధవరం 1 గ్రామపంచాయతీలో అలీనగర్ టు ఈదుగా వద్దకు రోడ్డు నిర్మించమని ఎన్నో సంవత్సరాల నుంచి అడుగుతున్న నోచుకోని రోడ్డు పనులు నేడు కూటమి ప్రభుత్వంలో సాధ్యమవుతున్నది. రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు గారి నేతృత్వంలో మాధవరం 1 గ్రామంలోని కూటమి ప్రభుత్వం నేడు రోడ్డు ఫార్మేషన్కు సంబంధించిన పనులు మొదలుపెట్టడం జరిగింది. అతి త్వరలో ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేసి ఎన్నో సంవత్సరాల నుండి కార్యాచరణకు నోచుకోని అలీ నగర్ నుంచి మహబూబ్నగర్ ఈద్గా వద్దకు వెళ్లేదారిని వేయించడం మన ముస్లిం మైనారిటీ సోదరులకు వారు పడుతున్న ఇక్కట్ల నుంచి గట్టెక్కించినట్టే అవుతుంది. ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు గారితో పాటు టిడిపి నాయకులు రాజారాం,శ్రీనువాసులు, మురళి రాయల్,మహబూబ్ బాషా, డా. షాహిద్ ఖాన్,మస్తాన్, జిలాని,తాజుద్దీన్, వెంకటేష్, అలీనగర్ ప్రజలు పాల్గొన్నారు.

# కలకడ ఎస్టీ కాలనీలో సివిల్ రైట్స్ డే




కలకడ మేజర్ న్యూస్ : బాలయ్య గారి పల్లె గ్రామపంచాయతీ ఎస్టి కాలనీ నందు ఈ రోజు సివిల్ రైట్స్ డే కార్యక్రమము కలకడ తాసిల్దార్ మహేశ్వరి బాయ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఓ , MEO , APM , DT, Dy,Mpdo, VRO, పంచాయతీ కార్యదర్శి, కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు తమకు శ్మశానము స్థలం కావాలని, ఎషె తీశ్భున సదుపాయం కావాలని అడిగారు. దీనిపై తహశీల్దార్ వారు, ఎంపిడిఓ వారికి వివరణ ఇచ్చి త్వరలోనే ఈ యొక్క పనులు చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు స్థానిక గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ 78 వర్ధంతి సందర్భంగా నివాళి : గోశాల దేవి



పుల్లంపేట మేజర్ న్యూస్: పుల్లంపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిగమాల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు భారత జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గోసాల దేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాంతయ్య, నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసల బాలమురళీకృష్ణ, పుల్లంపేట మహిళా నాయకురాలు సిగమాల జ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం వహించిన నాయకులలో అగ్రగన్యుడు, దేశ ప్రజలు అందరూ మహాత్ముడని , జాతిపితగా గౌరవిస్తామని ,సత్యాగ్రహంలో పాల్గొనమని దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నప్పుడు1919లో ఏప్రిల్ లో మొదటిసారి విజయవాడలో ఉపన్యసించారు దీనివలన తెలుగు ప్రజలలో చైతన్య వచ్చిందని తెలిపారు మహాత్మా గాంధీ 1948 జనవరి 30న ఢిల్లీలో బిర్లా హౌస్ వద్ద నాదూరం గాడ్సే చేత హత్యకు గురయ్యారు, కావున ఈ రోజున అమరవీరుల దినోత్సవంగా పాటిస్తూ, దేశ స్వాతంత్రం కోసం పాటుపడిన జాతిపితను, ఇతరుల త్యాగాలను స్మరించుకోవాలని,శాంతి, అహింస ఆయుధాలుగా భారత స్వాతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించిన గొప్ప నాయకుడని బాపూజీకి, దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన ఇతర అమరులకు గౌరవ సూచికంగా ఈరోజును పాటిస్తామని ఆయన అన్నారు. ఈ రోజును దేశ ప్రజలందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి గాంధీజీకి నివాళులర్పించామని తెలిపారు. ఈయన సేవలను గుర్తించి ఆరోజు భారత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ కుటుంబాల జీవనోపాధికి కారణమైన 100 రోజుల పనికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA) అనే పథకానికి ఆ మహాత్ముడు పేరు పెట్టడం జరిగింది, ప్రస్తుతం దీయజూ ప్రభుత్వం ఆయన పేరును తొలగించి ఇతరుల పేరును పెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ఈ బిజెపి నాయకులుకు ఆయన వర్ధంతి జరుపుకోవడానికి అర్హత కోల్పోయారు అన్నారు.

# ఆదిత్యలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు

## - హాజరైన గ్రామజ్యోతి సొసైటీ వ్యవస్థాపకరాలు బి.సుభద్ర



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఏ 21 ద మూమెంట్ గ్లోబల్ ఫౌండేషన్ ముంబై వారి సౌజన్యంతో శుక్రవారం గ్రామజ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో వ్యవస్థాపకరాలు బి.సుభద్ర అధ్యక్షతన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సును నిర్వహించారు.మానవ అక్రమ రవాణాకు ముగింపు పలకడానికి నిర్వహిస్తున్న జాతీయ అవగాహన ఉద్యమంలో భాగంగా భారతదేశమంతా 30కి పైగా ప్రాంతాలలో వాక్ ఫర్ ఫ్రీడమ్ అని అవగాహనను నిర్వహించబడుతోందన్నారు.అంతర్జాతీయ లాభాపేక్ష లేని సంస్థ ఏ21 వారు ఆలోచించి ప్రపంచవ్యాప్తంగా నాయకత్వం వహిస్తుందన్నారు.భారతదేశంలో ఈ కార్యక్రమాన్ని 2017 నుంచి ముంబై కేంద్రంగా పనిచేస్తున్న లాభాపేక్ష లేని సంస్థ ది మూమెంట్ ఫర్ గ్లోబల్ ఫౌండేషన్ ముంబై నిర్వహిస్తోందన్నారు.అప్పట్నుంచి భారతదేశం అంతట 105కి పైగా ప్రాంతాలలో ప్రతి సంవత్సరం నిర్వహించిన 237 వాక్ ఫర్ ఫ్రీడమ్ కార్యక్రమాల్లో 70 వేలమందికిపైగా పౌరులు పాల్గొన్నారన్నారు.మానవ అక్రమ రవాణాకు సంబంధించి సంకేతాల గురించి అలాగే ఎవరికైనా ప్రమాదంలో ఉన్నట్లు గమనిస్తే సంప్రదించాల్సిన జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ల గురించి అవగాహన కల్పించారు.ఉదాహరణకు 1098 ప్రమాదంలో ఉన్న పిల్లల కోసం చైల్డ్ లైన్ మరియు 181 మహిళల కోసం జాతీయ హెల్ప్ లైన్ అలాగే 1930 సైబర్ నేరాల హెల్ప్ లైన్ పాల్గొన్న ఈ నెంబర్లను తమ ఫోన్లో సేవ్ చేసుకొని తమ సమాజంలో మానవ అక్రమ రవాణా అరికట్టేందుకు అప్రమత్తంగా పౌరులుగా బాధ్యతగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ కూడా చేస్తున్నారు.అంతర్జాతీయ కార్మిక సంస్థ ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 4.96 కోట్ల మంది 49.6 మిలియన్లు లైంగిక దోపిడీ బలవంతపు శ్రమ అవయవాల అక్రమ రవాణా బలవంతపు భిక్షాటనము అశ్లీల కంటెంట్ శిశువిక్రయం బలవంతపు వివాహాలు గృహసేవల బలవంతపు పని సైబర్ నేరాలు అంటే ఆధునిక కాలపు బానిసత్వ రూపాల్లో చిక్కుకొని ఉన్నారన్నారు.ఏపీలో 2026 జనవరిలో కృష్ణా జిల్లాలో బలవంతపు శ్రమ కోసం అపహరించి అమ్మబడిన ముగ్గురు పిల్లలను రక్షించారని,అలాగే 2025 డిసెంబరులో విజయవాడలో శిశువుల అక్రమ విక్రయముతా నుంచి ఐదుమంది శిశువులను రక్షించారన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య కాలేజీ డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగ సులోచన డిస్ట్రిక్ట్ ఇంచార్జి ఆఫీసర్ అండ్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్,అన్నమయ్య జిల్లా,ఇర్ఫాన్ హుస్సేన్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్,మదనపల్లె సులోచన,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్మెంట్ అలాగే ఎక్సైజ్ సబ్ - ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.సుమారు 500 మంది పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించి వాళ్లకు రక్షణ పొందే రక్షణ బ్యాండ్ ను అంటే హెల్ప్ లైన్ నెంబర్లు ఉండే బ్యాడ్జెస్ పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అలాగే ప్లే కార్డులు అన్నింటిని కూడా విద్యార్థులకు అందించి వాటి ద్వారా వారికి అవగాహన కలిగించడం జరిగింది.అలాగే వాక్ ఫర్ ఫ్రీడమ్ ఒక సైలెంట్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఇందుకు సహకరించిన కళాశాల డైరెక్టర్ రామలింగా రెడ్డికి విచ్చేసిన అతిధులకు పేరుపేరునా గ్రామ జ్యోతి సొసైటీ సుభద్ర ధన్యవాదాలు తెలిపారు.

# మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

## - కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ డిమాండ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్.రెడ్డి సాహెబ్ ఆద్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు.ఇందులో భాగంగా జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మహాత్మా గాంధీ విగ్రహాలు ఏర్పాటు చేసి ఆయన సేవలు స్మరిస్తుంటే ఇక్కడ బిజెపి పాలకులు ఆయన పేరును తుడిచిపెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అనేది ఉపాధి కూలీలకు హక్కు లాంటిదని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేసి పేరు తిరగని విబిజీ రాంజీ పథకాన్ని తీసుకురావడం దుర్మార్గమన్నారు.ఫిబ్రవరి 2వ తేది నుంచి నరేగాను కొనసాగించాలని,జీ రాం జీ పథకాన్ని రద్దు చేయాలని ఎపి సిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టడానికి పిలుపునిచ్చారని తెలిపారు.జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం చట్టంలోని నిబంధనలను నిర్వీర్యం చేస్తూ,పనిదినాలు తగ్గిస్తూ,బిల్లుల చెల్లింపులు ఆలస్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం పథకాన్ని అప్రతిష్టపాలు చేయడానికి కుట్ర చేస్తోందని విమర్శించారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రాం జి అనే విధానాన్ని రద్దు చేసి జాతీయ,గ్రామీణ ఉపాధి హామీచట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.భారతదేశంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అనేది ఉపాధి కూలీలకు హక్కు లాంటిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లె టౌన్ మైనార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ పీర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అభ్యర్థి చైతన్య,మాజీ టౌన్ సెక్రటరీ మహమ్మద్ అలీ మరియు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ లో రోడ్డు భద్రత అవగాహన



జమ్మలమడుగు మేజర్ న్యూస్: స్థానిక దాల్మియా సిమెంట్ ప్లాంట్ లో శుక్రవారం ఉదయం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం జరిగింది. దాల్మియా సిమెంట్ ప్లాంట్ లోని దాదాపు 75 మంది డ్రైవర్లు, మెకానిక్‌లు మరియు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రోడ్డు భద్రతకు సంబంధించిన సూచనలను రవాణా శాఖ అధికారులు తెలిపారు. మరియు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ డ్రైవర్లు లేన్ క్రమశిక్షణను పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని మరియు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని కోరారు. అలాగే, రోడ్డు భద్రతా పోటీ బహుమతి విజేతలకు కొన్ని బహుమతులు పంపిణీ చేశారు. విజేతలకు హెల్మెట్‌లను అందజేశారు. రవాణా శాఖ అధికారులు ఆర్టీవో ఎంవిఐ రవీంద్ర నాయక్, ఎఎంవిఐ మర శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ శాఖ అధికారులు జమ్మలమడుగు గ్రామీణ సిఐ భాస్కర్ రెడ్డి, ఎస్ఐ లక్ష్మీ నారాయణ, దాల్మియా సిమెంట్ ప్లాంట్ టెక్నికల్ హెడ్ రాజీవ్ కుమార్ సింగ్ మరియు జిఎం హెచ్ ఆర్ హెడ్ ఉమేష్ కోలాత్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ 2.0 డైరీలు ఆవిష్కరణ



పులివెందుల మేజర్ న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన జగన్ 2.0 డైరీలో ఆవిష్కరణను కడప ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ప్రణీత్ కుమార్ కడప ఎంపీ వైస్ అవినాష్ రెడ్డిని మున్సిపల్ ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డిని శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు జగన్మోహన్ రెడ్డి 2029లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజల సంక్షేమం కోసం కార్యకర్తల కోసం జగన్ 2.0 ద్వారా సుపరిపాలన అందించడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మేనిఫెస్టో హామీలు అమలు చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఎస్టియు నాయకులు




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల ఎస్ టి యు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జయరాం రెడ్డి అబ్దుల్ హుస్సేన్ ల ఆధ్వర్యంలో "మేనిఫెస్టో హామీల అమలు" కోరుతూ దశల వారి పోరాట కార్యమాలలో శుక్రవారం మండల తహశీల్దారు చంద్ర శేఖర్ రెడ్డి కి వినతీ పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఎదురు చూసినప్పటికి నిరాశే ఎదురవుతున్న దృష్ట్యా దశల వారి పోరాట కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగిందని తెలియ జేస్తూ, 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి. 30% మధ్యంతర భృతి మంజూరు చేయాలి, సి పి ఎస్ రద్దు అంశం పై వెంటనే నిర్ణయం తీసుకొని పాత పెన్షన్ విధానాన్ని సత్వరం అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం మెమో నెం. 57 మేరకు 2004 సెప్టెంబర్ మునుపు నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన 2003 డిఎస్సి ఉపాధ్యాయులు, పోలీసులు, ఇతర విభాగాలలో నియమించబడిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించవలసిన నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్స్ చంద్ర హాసరెడ్డి, పుల్లయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి,గురయ్య,జిల్లా కమిటీ సభ్యులు నారాయణ రెడ్డి, మహానంది,రీజనల్ కో. కన్వీనర్ రమణయ్య ఆర్థిక కార్యదర్శి బాల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

## హిందూతత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవు



పులివెందుల మేజర్ న్యూస్: హిందూ తత్వం, దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు -- అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవు! రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తరపున జాతీయ అధ్యక్షులు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి, జాతీయ వర్కింగ్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు లెక్కల మణికంఠ రెడ్డి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదం వంటి అత్యంత పవిత్రమైన అంశంపై ఆధారరహిత ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేయడం కోట్లాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విషయం. జంతు కొవ్వు కలుపుతున్నారనే అపోహలను వ్యాప్తి చేసి భక్తుల్లో అనవసర ఆందోళన కలిగించడం దురదృష్టకరం. విచారణలు, అధికారిక స్పష్టీకరణల తర్వాత అలాంటి ఆరోపణలకు ఆధారాలు లేవని వెల్లడైన నేపథ్యంలో కూడా ఈ అంశాన్ని వక్రీకరించడం తగదు. ఈ తరహా విషయాల్లో నిజానిజాలు నిర్ధారించుకోవాల్సిన అవసరాన్ని భారత సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో గుర్తు చేసింది. నిర్ధారణ లేకుండానే అప్పటి బాధ్యులపై ఆరోపణలు చేయడం సరికాదు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహించిన మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని లక్ష్యంగా చేసుకుని నిందలు వేయడం అన్యాయం. అదేవిధంగా రోజా గారి గురించి వ్యక్తిగతంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం, అసభ్యంగా మాట్లాడడం అత్యంత ఖండనీయమైనది. రాజకీయ భేదాలు ఉండవచ్చు, కానీ వ్యక్తిగత దూషణలు సమాజానికి హానికరం. హిందూ ధర్మంలో ఆరాధ్యమైన దేవతలు, ఆలయాలు, సంప్రదాయాల గురించి తక్కువ చేసి మాట్లాడటం ఎవరికీ శ్రేయస్కరం కాదు. పవిత్ర దైవ స్వరూపాల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం భక్తుల విశ్వాసాలపై నేరుగా దెబ్బ కొట్టినట్టే. భక్తి విషయాల్లో సంయమనం, గౌరవం అత్యవసరం. అందువల్ల హిందూ తత్వం మీద గానీ, శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదంపై గానీ తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే వెంటనే అరెస్టులు చేసి, భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి అసత్య ప్రచారాలకు ముందుకు రాకుండా ప్రభుత్వం తీవ్రంగా వ్యవహరించాలని మేము స్పష్టంగా కోరుకుంటున్నాము. అలాగే హిందూ సంఘాలవారు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా తీసుకుని, భవిష్యత్తులో ఎవరూ హిందూ ధర్మం, దేవాలయాలు, దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. సమాజంలో అవగాహన కల్పిస్తూ, భక్తుల విశ్వాసాలను కాపాడే దిశగా ముందుకు రావాలి. భక్తుల విశ్వాసాలను కాపాడటం, దేవాలయాల గౌరవాన్ని నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఎవరైనా---ఎంత పెద్ద నాయకులైనా, ఎంత పెద్ద హోదాలో ఉన్నవారైనా ధర్మం, దైవ విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడితే సమాజం సహించదు. పరస్పర గౌరవం, బాధ్యతాయుతమైన మాటలు, నిజాల ఆధారంగా మాట్లాడటం ద్వారానే మన సంస్కృతి, విశ్వాసాలు రక్షించబడతాయి.

## పిఆర్సీ వేసి 30 శాతం ఐఆర్ ను ప్రకటించాలి - పెండింగ్ సమస్యలపై ఎస్టీయు పోరుబాట



కలసపాడు మేజర్ న్యూస్ పన్నెండవ పిఆర్సిని ఏర్పాటు చేసి 30 శాతం ఐఆర్ ను ప్రకటించడంతో పాటు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శేఖర్ బాబు, ఎన్.శివారెడ్డి, కె.వి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఎస్టియు చేపట్టిన దశల వారి పోరాటంలో భాగంగా శుక్రవారం కలసపాడులోని తాసిల్దార్ జి.మధురవాణికి వినతి పత్రం సమర్పించిన తదనంతరం వారు మాట్లాడుతూ,11వ పిఆర్సి గడువు ముగిసి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ పిఅర్సి నియామకంపై గాని, మధ్యంతర భృతిపై కానీ,పెండింగ్ బకాయిలపై కాని,పెన్షన్ ప్రయోజనాల చెల్లింపులపై కానీ,పెండింగ్ డిఏలపై కానీ ప్రభుత్వం దృష్టి సారించకపోవడం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం పిఆర్సి కమిటీ చైర్మన్ గా మన్మోహన్ సింగ్ ను నియమించినప్పటికీ 2024 జూన్ లో ఆయన రాజీనామా చేస్తే, ఆయన స్థానంలో ఇంతవరకు మరొక అధికారిని నియమించకపోవడం సరికాదన్నారు.2023 జూలై నుండి అమలు కావాల్సిన పిఆర్సి అమలుపై చర్యలు చేపకట్టకపోవడం దారుణమన్నారు.అదేవిధంగా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు.సుమారు 34వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉండగా కేవలం అరకొరా చెల్లింపులు జరిపి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు.పదకొండవ పిఆర్సి బకాయిల విషయంలోనూ,డీఏ బకాయిల విషయంలోనూ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. పదవీవిరమణ చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంవత్సరాల తరబడి పెన్షన్ ప్రయోజనాలు చెల్లించకపోవడం తీవ్ర ఆక్షేపణీయమన్నారు.నాలుగు డిఏలు చెల్లించాల్సిన ఉండగా ఎప్పుడు చెల్లిస్తారో కూడా చెప్పకుండా కాలం వెళ్లబుచ్చడం సాగతీత ధోరణికి నిదర్శనం అన్నారు. వెంటనే పన్నెండవ పిఆర్సి నియమించి,ముప్పై శాతం మధ్యంతర భృతిని ప్రకటించడంతోపాటు,పెండింగ్ బకాయిలపై స్పష్టమైన రూట్ మ్యాప్ ను ప్రకటించి ఉద్యోగుల పేస్లిప్పులలో పొందుపరచాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57ను 2003 డీఎస్సీ వారికి వర్తింపజేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.పెండింగులో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.దశల వారి పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టరేట్ల దగ్గర,ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష,ప్రధాన,ఆర్థిక కార్యదర్శులు ఎస్.వి.సత్యనారాయణ,ఎం.బాలరాజు నాయక్, పి.గురుప్రసాద్, ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు,జిల్లా కమిటీ సభ్యులు ఎం.వి.రమణ, బి.ఎన్.వి.ప్రసాద్, జి.రమణారెడ్డి,ఎం.రామకృష్ణారెడ్డి, వినోద్ కుమార్,కమాల్,మండల కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి, చెన్నారెడ్డి,గురప్ప,రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చివరి క్షణంలో మానవ గౌరవం నిలబడేలా చేస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ : గుర్తు తెలియని వ్యక్తి రైలు ప్రమాదంలో మరణించగా స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, అహమ్మద్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అంత్యక్రియలను పూర్తి చేశారు. చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు
82972 53484, 9182244150.



సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
శనివారం
31 జనవరి 2026

## గతంలో కట్టిన భవనానికి దిక్కులేదు : మళ్లీ నూతన భవనం చేపట్టారు



సంబేపల్లి మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ కస్పాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గత తెదేపా ప్రభుత్వంలో రూ ఐదు లక్షలు నిధులతో అంగన్వాడి కేంద్రం మంజూర అయింది అప్పట్లో పనులు దక్కించుకున్న గుత్తేదారు గోడల వరకు పనులు చేసి అలాగే వదిలేశాడు వైకాపా ప్రభుత్వంలో నాడు నేడు కింద రూ 13 లక్షల నిధులతో మళ్ళీ అంగన్వాడి భవనం మంజూర అయింది పాత భవనం అనుకుని పది అడుగుల దూరంలో మళ్లీ కొత్త భవనం నిర్మాణానికి పిల్లర్లు వరకు పనులు చేసి వదిలేసారు ప్రస్తుతం శెట్టిపల్లి 1-2 రెండు కేంద్రాలు అద్దె భవనంలో నడుస్తున్నాయి ప్రభుత్వాలు పక్కా భవనాలు మంజూరు చేస్తున్న అధికారుల అలసత్వం వలన పనులు ముందుకు సాగడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు నూతన భవనం పనులు చేయకుండా పాత భవనానికి పనులు చేపట్టి ఉంటే పనులు పూర్తి చేయమని స్థానికులు చెబుతున్నారు ప్రభుత్వ ధనం దుర్వినియోగం తప్ప పనులను పూర్తి చేసిన దాఖలాలు మాత్రం లేవని చెప్పవచ్చు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిలిచిపోయిన భవన నిర్మాణాలు పనులు పూర్తిచేసి అంగన్వాడి కేంద్రం కు పక్కా భవనాలు అందించాలని పలువురు కోరుతున్నారు

## జాతిపిత మహాత్మా గాంధీకి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల



రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలో టోల్ గేట్ వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు శుక్రవారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా వాదంతో ఎంతటి కఠినమైన లక్ష్యాన్ని కూడా చేదించవచ్చని నిరూపించి బ్రిటిష్ వారి చెర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించినటువంటి వ్యక్తి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన మహోన్నతమైన వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని ఆయన స్వాతంత్రం కోసం పోరాడిన సేవల గురించి ఆయన కొనియాడారు. అలాగే సూర్యచంద్రాదులు ఉన్నంతవరకు మహాత్మా గాంధీ పేరు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా టోల్గేట్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహశీకు ఘనంగా నివాళు లు అర్పించిన రైల్వేకోడూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండ్యాల విజయకుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు ప్రముఖులు నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రైల్వేకోడూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండ్యాల విజయకుమార్, ప్రధాన కార్యదర్శి కలువా మురళీధర్, కోశాధికారి పెదబల్లి సుబ్బారావు మరియు సభ్యులు పాల్గొనడం జరిగినది.

# మిట్స్ వర్శిటీలో సి.ఎస్.ఐ (ఏ.ఐ) 100కే - ఏ.ఐ రెడీనెస్ సెషన్

### - హాజరైన ఫుల్ స్టాక్ జావా ట్రైనర్ ఎం.చంద్రశేఖర్



కురబలకోట,మేజర్ న్యూస్ : కురబలకోట మండలం,అంగళ్లు వద్దగల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) – హైదరాబాద్ ఛాప్టర్ సహకారంతో శుక్రవారం సి.ఎస్.ఐ ఏ.ఐ 100కే – ఏ.ఐ రెడీనెస్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరుకు చెందిన టెక్స్ అకాడమీ,ఫుల్ స్టాక్ జావా ట్రైనర్ ఎం.చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా కృత్రిమ మేథస్సు రంగంలో లక్షమంది యువతకు శిక్షణ ఇవ్వాలనే సి.ఎస్.ఐ లక్ష్యంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులను చిన్న గ్రూపులుగా విభజించి,తక్కువ సమయంలో ఉపయోగపడే విషయాలు చదవడం,నిజ జీవిత ప్రాజెక్టులపై పనిచేయడం ద్వారా కృత్రిమ మేధస్సుకు సంబంధించిన విషయాలపై పట్టుసాధించవచ్చునన్నారు. తద్వారా విద్యార్థులలో పది రెట్లు ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందన్నారు. రాష్ట్ర మరియు భారత ప్రభుత్వ జాతీయ ఏ.ఐ మిషన్‌కు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు అధ్యాపకులు కూడా పాల్గొని నూతన టెక్నాలజీలైన మెషిన్ లెర్నింగ్,జెనరేటివ్ ఏ.ఐ క్వాంటమ్ కంప్యూటింగులపై శిక్షణ పొందడం ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సి.ఎస్.ఐ డిజిటల్ సర్టిఫికేట్స్ అందజేస్తారు. విద్యార్థులకు ఐటీ కంపెనీలతోపాటు డేటా అనలిటిక్స్,ఫైనాన్స్ మరియు ఆరోగ్య రంగాలలో కూడా భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీదేవి,కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.నిత్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 35 లక్షల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రిలో లిఫ్ట్ ఏర్పాటు



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు నియోజకవర్గం పీలేరు, వాల్మీకిపురం ప్రభుత్వ ఆసుపత్రులలో లిఫ్ట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించారు. ఇటీవల జరిగిన నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి కమిటీల సమావేశాలలో తన దృష్టికి వచ్చిన ఆసుపత్రులలోని సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దృష్టి సారించారు. ప్రాధాన్యత క్రమంలో ఏ ఆసుపత్రిలో ఏ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలో తెలుసుకొని సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఆయన కృషి ఫలించి పీలేరులోని వంద పడకల ఆసుపత్రి, వాల్మీకిపురంలోని 50 పడకల ఆసుపత్రి లో కొత్తగా లిఫ్టులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పీలేరు ఆసుపత్రికి రూ. 35.60 లక్షలు, వాల్మీకిపురం ఆసుపత్రికి రూ. 38.30 లక్షలు నిధులు మంజూరు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఈనెల 28న ఉత్తర్వులు జారీ చేశారు. అవి శుక్రవారం పీలేరు, వాల్మీకిపురం ఆసుపత్రులకు అందాయి. ఈ నేపథ్యంలో పీలేరు ఆసుపత్రిలో లిఫ్ట్ ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని శుక్రవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోటపల్లి బాబురెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా వాళ్ళు తెలియజేశారు. లిఫ్ట్ తో పాటు మరిన్ని వసతులు కల్పించేందుకు పీలేరు, వాల్మీకిపురం ఆసుపత్రులను ఏపీ ఎం ఎస్ ఐ డి సి (ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్) ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలిస్తారని వారు తెలియజేశారు. పీలేరు ఆసుపత్రిలో లిఫ్ట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినందుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైసీపీ కార్యసాధకులే పార్టీకి కొండంత అండ: మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : వైసీపీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, పార్టీకి వారే బలమని, కొండంత అండ అని వైఎస్‌ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్ర వారం స్థానిక మండలంలోని తిమ్మిశెట్టిపల్లి, వివి కండ్రిగ గ్రామాలలో జరిగిన వైయస్సార్సీపీ గ్రామ కమిటీ నిర్మాణ సమావేశ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి చంద్రబాబు నాయుడు ,కూటమి నాయకులు అడ్డగోలు హామీలు ఇచ్చి చివరకు చేతులెత్తేసారని ఆయన మండిపడ్డారు. వైయస్సార్సీపీ ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు చేసే వారని, చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటయ్యాక పింఛన్లు మంజూరు కాక వేలాదిమంది వాటి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని గొప్పలు చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం ఆ పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయల చొప్పున హామీని సైతం అట కెక్కించా రని దుయ్యబట్టారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ప్రజల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలు,కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికే పదవులు వస్తాయని అందులో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. అందరి ఆమోదంతోనే గ్రామ కమిటీలను నియమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, సాయి కిషోర్ రెడ్డి, చెవ్వు శ్రీనివాసులు రెడ్డి పంజం వేణు గోపాల్ రెడ్డి, వెంకట రెడ్డి,జడ్పీటీసీ రత్నమ్మ సర్పంచులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లును వెంటనే అమలు చేయాలి..ఎస్టియు నాయకులు



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు ఎస్టియు మండలశాఖ నాయకులు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శుక్రవారం ములకలచెరువు డిప్యూటీ తహసిల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం దశల వారి పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ జి. అమరనాథ రెడ్డి మాట్లాడుతూ జీవన వ్యయం నిరంతరం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, మా న్యాయమైన డిమాండ్ల అమలు అత్యవసరమైంది అని అన్నారు. మా న్యాయమైన డిమాండ్లును వెంటనే అమలు చేయాలని అన్నారు. ఎస్టియు జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ కె. శ్రీరాములు మాట్లాడుతూ వెంటనే 12వ వేతన సవరణ సంఘంను ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి మంజూరు చేయాలి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు పే స్లిప్పులో చూపించి వెంటనే చెల్లించాలి అన్నారు. ఎస్టియు మండల ప్రెసిడెంట్ ఖాదర్ వలి మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను అమలు చేయాలి. మండల ప్రధాన కార్యదర్శి జయరాం రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌకర్యాలు చెల్లించాలి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన నాలుగు డిఏలను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. పై అంశాలన్నీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జీవన భద్రతకు సంబంధించినవిగా ఉండటంతో, వీటిపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాము అని అన్నారు. కార్యక్రమంలో ఎస్టియు మండల నాయకులు, కె.రాజారెడ్డి, కె.రహంతుల్లా, పి.భాస్కర్ రెడ్డి,జె.మల్లికార్జున, పిశ్రీధర్, ఎం.రామాంజులు, నౌషాద్, ఉమ్మడి రమణ,కట్టా రమణప్ప, జి.శంకరప్ప, ఈ.వెంకటరమణనాయక్, వేమనారాయణ నాయక్,గౌస్ బాషా, ఉమశంకర్ రెడ్డి, హరికృష్ణ,రమణప్ప, నాగరాజు, రెడ్డెప్ప,సుధాకర్ రెడ్డి,మారుతీ ప్రసాద్, తులసి నాయుడు,రఘు,రఫీ,ఇంతియాజ్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుద్ర నక్షత్రం సందర్భంగా హోమాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. మరియు సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాముల బృందం పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై చర్చిస్తున్న తులసి రెడ్డి



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** సింహాద్రిపురంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం సింహాద్రిపురంలో రైతాంగ సమస్యలపై రైతులతో తులసి రెడ్డి చర్చించారు. పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని, కొనేవారే లేరని, పంటల బీమా అమలు కావడం లేదని, ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని, డ్రిప్ ఇరిగేషన్ పథకం నామమాత్రం అయిందని రైతులు తులసి రెడ్డితో చెప్పారు, సింహాద్రిపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి అలియాస్ బాబు, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ రెడ్డి,యాగంటి బాలకృష్ణారెడ్డి,అమర్నాథ్ రెడ్డి, బందారు వెంకటేశు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఆటో డ్రైవర్లకు ప్రొద్దుటూరు ఆర్. టి. ఓ. మనిషా, ఎం. వి. ఐ. రవీంద్ర నాయక్, రోడ్డు భద్రత అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఆర్టీవో ట్రాఫిక్ నియమాలు పాటించాలని తెలుపుతూ, లైసెన్సు లేనివారు, ఎల్. ఎల్. ఆర్. పొందిన వారు మాత్రమే డ్రైవింగ్ నేర్చుకొని తద్వారా లైసెన్సు పొందినవారు రోడ్ల పైన వెహికల్స్ను డ్రైవింగ్ చేయడానికి అర్హులని తెలిపారు. స్కూల్ పిల్లలను తోలుతున్న ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. డ్రైవింగ్లో ఉన్నప్పుడు మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని చెబుతూ, ఒకవేళ ఎవరైనా అలాగని మా దృష్టికి వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవీంద్ర నాయక్ మాట్లాడుతూ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ అన్నది చాలా బాధ్యతతో కూడుకున్న విషయమని తెలిపారు. మనం నడుపుతున్న వాహనంలో అనేక మంది జీవితాలు ఆధారపడి ఉంటాయని, వారితోపాటు మీ కుటుంబీకులు, మీ తల్లిదండ్రులు కూడా, మీ మీదనే ఆధారపడి ఉంటారు కాబట్టి, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే అందరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుంటారని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవర్ ఎలాంటి పరధ్యానంలో లేకుండా, చాలా కాన్ఫిడెంట్గా ఉండాలన్నారు. ఏ. ఎం. వి. ఐ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వెహికల్స్ కు ఆల్ ఫోర్స్ ఫర్ఫెక్ట్ గా ఉండాలని సూచిస్తూ అలా లేని వాహనాలకు, మోటర్ వెహికల్స్ ఆక్ట్, ప్రకారం పెద్ద మొత్తంలో చెలానాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్. ఆటో యూనియన్ నాయకులు ప్రసాద్ రెడ్డి. నరేంద్ర. మున్నా. రెడ్డప్ప. దస్తగిరి. దివాకర్. అబ్రహం. ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

## రైతుల కష్టసుఖాలు పంచుకునేందుకు ఈ పదవిని చేపట్టా..!



**ఎల్ ఎస్ పి చైర్మన్ ఈగ రమణారెడ్డి..**

**విజయమ్మ రితీష్ రెడ్డి చొరవతో పెద్ద చెరువు తూముకు విముక్తి**

**రైతులకు సకాలంలో నీరందిం చేందుకు సొంత నిధులతో చెరువులు మరమ్మత్తులుచేశా**

**అధిష్టానం నాపై నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న**

**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని చెరువుల ద్వారా సకాలంలో నిరంధించి వారి కష్టసుఖాలలో పాలుపంచుకునేందుకే ఎల్ ఎఫ్ సి చైర్మన్ పదవిని తీసుకున్నానని చైర్మన్ ఈగ వెంకటరమణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని రైతులకు నీరు అందించే పెద్ద చెరువు చెన్నంపల్లి చెరువు బి కోడూరు తదితర నా పరిధిలోని చెరువులన్ని సంబంధించిన వాల్ గేట్లకు అమర్చిన షట్టర్లు పనిచేయకపోవడంతో నీరు ఉన్న రైతులకు సకాలంలో అందించలేక నిరుపయోగంగా మారాయి. కూటమి ప్రభుత్వము ఏర్పడిన తర్వాత నాపై నమ్మకముతో రైతులకు సేవ చేయాలనే దృఢ సంకల్పముతో ఎల్ఎఫ్సి డాం చైర్మన్గా బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి సహకారముతో ఎల్ఎఫ్సి డ్యాం చైర్మన్గా నన్ను నియమించారన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా చెరువులకు సంబంధించిన నీరు వదిలేషెటర్లు పనిచేయడం లేదని మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు సమన్వయకర్త రితీష్ రెడ్డికి రైతులు తమ సమస్యలు విన్నవించుకోగా వెంటనే వారు స్పందించి రైతుల కంట కన్నీరు రాకూడదని వారు ఎప్పుడు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి అంటూ చెబుతూ తత్వారీగాన రైతులకు నీరు అందించేలా చర్యలు చేపట్టాలని ఎల్ఎస్పి చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డికి తెలపగా అధిష్టానం ఆదేశాల మేరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు సహక రించకపోయినా తన సొంత నిధులు వేచించి రైతులకు ఎక్కడెక్కడ సమస్య వాటిలో బద్వేల్ చెరువు చెన్నంపల్లి చెరువు చెముదురు చెరువుల లోకి నీరువెళ్లకుండా అడ్డుపడిన వ్యర్థాలను ప్రత్యేక తెప్పించిన మోటార్ల ద్వారా పెద్దాలన్ని తొలగించి పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా పెద్ద చెరువు తూము చెరువులకు నీరు అందించే గేట్ వాల్ షట్టర్ విరిగిపో వడంతో నీరును విడుదల చేసేందుకు కష్టతరం కావడంతో వైజాగ్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన నిపులను పిలిపించి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పర్యవేక్షణలో కూటమి అభ్యర్థి బొజ్జా రోషన్న వారి సూచనల మేరకు బద్వేల్ పెద్ద చెరువు షట్టర్ రిపేర్ చేయాలంటే దాదాపుగా నీటిలోకి 20 నుంచి 30 అడుగుల లోతులోకి వెళ్లి మరమ్మతులు చేయాలని ఉండగా ఎల్ ఎస్ పి చైర్మన్ ఈగ వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో వైజాగ్ అండర్ వాటర్ వర్క్స్ రిపేరు చేసే నిపులను పిలిపించి శుక్రవారం దాదాపుగా కొన్ని గంటల శ్రమించశ్రమించి షట్టర్ మరమ్మతులు చేయడంతో పెద్ద చెరువు క్రింద చెరువులకు నీరు విడుదల చేయడం జరిగింది ఇందులో పెద్ద చెరువు చైర్మన్ భూమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సురేంద్ర, భాస్కరరెడ్డి, ఇరగేషన్ ఎస్సీ, డి ఈ , చెముదూరు ఈగ సుబ్బారెడ్డి వెల్లవర్తి సుబ్బారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి మరియు కొందరు రైతులు పాల్గొన్నారు.వైజాగ్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన నిపుణుల ద్వారా ఈరోజు పెద్ద చెరువు షటర్ను మరమ్మతులు చేసి రైతులకు సకాలంలో నీరు అందేలా చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితీసి రెడ్డి పరిధిలోని బద్వేల్ నియోజకవర్గం లోని రైతులు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వారి కష్టసుఖాలలో పాలుపంచుకునేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.





## మున్సిపల్ కమిషనర్‌గా మునికుమార్

**పులివెందుల మేజర్‌న్యూస్:** మున్సిపల్ కమిషనర్గా మునికుమార్ నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. పులివెందుల మున్సిపల్ కమిషనర్గా పనిచేస్తున్న రాముడు కొన్ని అనివార్య కారణాలవల్ల ఆయనను బదిలీ చేయడం జరిగింది. అప్పటినుంచి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా సురేష్ బాబు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్ గా మునికుమార్ ను. నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్గా మునికుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు.

## మానవత సేవలు ప్రశంసనీయం

### మాజీ ఎంపీ డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవలు ఎంతో ప్రశంసనీయం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ డా.ఎన్. తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో దివ్యాంగుడైన బ్రహ్మానంద రెడ్డికీ ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ ని వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తులసిరెడ్డి చేతుల మీదుగా ట్రై సైకిల్ వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ సూక్తులను ఆచరణలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేసి చూపిస్తోందన్నారు. నానాటికీ మానవత్వం అంతరించిపోతున్న ప్రస్తుత సమాజంలో మానవత్వం ఇంకా ఉందని మానవత సభ్యులు నిరూపించడంపై సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగీశ్వర్ బాబు, సభ్యులు బాలాజీ, రామ్మోహన్ రెడ్డి, డా.రంగయ్య, సుభాష్, ఈశ్వర్, దిలిప్, నాయకులు డా.సుబ్రమణ్యం, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేషు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్యామలా మాతంగీదేవి ఆలయంలో నవరాత్రి ప్రత్యేక పూజలు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు మండల పరిధిలోని కడప--పుష్పగిరి ప్రధాన రహదారి వద్ద గోపవరం గ్రామ సమీపంలోని కాశీపురంలో వెలసిన శ్రీ శ్యామలా మాతంగీదేవి ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం అమ్మవారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు జగద్గురు శ్రీ అభినవోద్దండ విద్య శంకర భారతి స్వామివారి శిష్య బృందం ఆధ్వర్యంలో పుణ్యవచనం,గణపతి పూజతో పాటు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ శ్యామలా మాతంగీదేవి అమ్మవారిని పలు రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు.శుక్రవారం కావడంతో అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ సృజన గ్రూప్2కు ఎంపిక



**కలసపాడు, మేజర్‌న్యూస్** మండలంలో పలు పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన లక్ష్మీ సృజన ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాలలో సీనియర్ అకౌంటెంట్ ఆఫీసర్గా ఎంపిక కావడం కలసపాడు మండలంలోని పలు పంచాయతీల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు సృజన పనితీరు మంచితనం ప్రజలను గౌరవించడం ఆమె కృషికి ఈ ఎంపిక సంతోషకరమని పలువురు ప్రజలు వర్షం వ్యక్తం చేశారు

## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్




రైల్వేకోడూరు మెజర్‌న్యూస్ : రైల్వే కోడూరు: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని, స్థానిక టోల్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు క్లబ్ స్థాయి ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెండ్యాల విజయకుమార్ (ఎ206ఖ వైస్ గవర్నర్, గోల్డెన్ స్టార్ ఖజ+ఖీ),కే సి జి ఎఫ్ గాదం శెట్టి సుమన్ కుమార్ (ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్) ,తిరునామల సత్యనారాయణ (రీజినల్ చైర్మన్ ఎ),టంగుటూరి దశరథ (వాసవి క్లబ్ అధ్యక్షులు, రైల్వే కోడూరు),జొన్నలగడ్డ సత్యనారాయణ గారు (ప్రధాన కార్యదర్శి)గ్రరె వెంకట నరసయ్య (కోశాధికారి), మరియు వీరితో పాటు వనితా క్లబ్ అధ్యక్షురాలు తేర్ల నాగరాణి, ప్రధాన కార్యదర్శి జలదంకి నాగ వైష్ణవి, కోశాధికారి చీతిరాల మాధవి వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ కుటుంబ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, గాంధీజీ శాంతి మరియు అహింసా మార్గాలను స్మరించుకున్నారు.

## కాంగ్రెస్ నాయకుడిపై దాడి అత్యంత బాధాకరం

### - మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా పరామర్శ



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లెలో మొలకలచెరువు మాజీ మార్కెట్ చైర్మన్ ఎం.ఎన్ చంద్రశేఖర్ రెడ్డిపై కూటమి పార్టీ నేత చేసిన దాడిని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చంద్రశేఖర్ రెడ్డిని కలుసుకొని పరామర్శించారు. అలాగే ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఎస్.కె.బాషా మాట్లాడుతూ మదనపల్లెలో చోటుచేసుకున్న ఘటన బాధాకరమన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్దతిప్పసముద్రం మండలం,బూర్లపల్లికి చెందిన మొలకలచెరువు మాజీ మార్కెట్ చైర్మన్,తంబళ్లపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎం.ఎన్ చంద్రశేఖర్ రెడ్డి గురువారం సొంత పనిమీద మదనపల్లెకు వచ్చారని,గొల్లపల్లి రింగ్ రోడ్డులో ఓ హోటల్ సమీపంలో చంద్రశేఖర్ రెడ్డి తన కారు నిలపారని,ప్రక్కనే ఉన్న లాడ్జిలోనికి వెళ్లి వచ్చేలోపే కారు చక్రాలకు లాక్ వేసి ఉండటంతో,తొలగించాలని అడిగిన సందర్భంగా జరిగిన గొడవలో చంద్రశేఖర్ రెడ్డిపై దాడి చేయడాన్ని ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం,పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కృష్ణప్ప,రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

## నేడే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



చిన్నమండేం, మేజర్, న్యూస్ : చిన్నమండెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు,మండల కమిటీ గ్రామ కమిటీ నాయకులు,కార్యకర్తలు,మండిపల్లి అభిమానులకు తెలియజేయడం ఏమనగా, మన మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి, లక్ష్మి ప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు మరియు మన టీడీపీ పార్టీ ఆదేశాలు మేరకు... నేడుఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమం మన మండలం లోని అన్ని గ్రామాలలో జరుగుతుంది. కావున మన మండలం లోని ప్రతి గ్రామం లో టీడీపీ నాయకులు, మండల కమిటీ, గ్రామ కమిటీ నాయకులు అందరు పింఛన్ కార్యక్రమం పాల్గొని ఫొటో లను ఎం టీడీపీ యాప్ లో అప్లోడ్ చేసి ఈ కార్యక్రమం ప్రజలలోకి తీసుకోని పోవాలని కోరుకుంటున్నానని మూగిరెడ్డెప్ప తెలిపారు.

# కల్తీ నెయ్యి మహా పాపాన్ని పోవాలని ముక్కా ప్రత్యేక పూజలు



పుల్లంపేట, మేజర్ న్యూస్; పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతీ లేబాకు వారి పల్లెలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు కూ.డా చైర్మన్ ముక్కారూపనంద రెడ్డి వై.సి.పి పార్టీ హయాంలో తిరుమలను అపవిత్రత చేసి కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదాన్ని దుర్వినియోగం చేసి వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించినందుకు తిరుమల దేవస్థానం పవిత్రంగా ఉండాలని లేబాకువారిపల్లి రామాలయంలో దేవాలయాన్ని శుద్ధి చేసి పూజారిచే పూజలు చేపించి రాష్ట్ర ప్రజలను సుఖశాంతులతో వర్ధిల్ల చేయాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్ధించారు. అనంతరం వత్తలూరు పంచాయతీలో దాదాపు 48 లక్షలు వ్యయంతో సి.సి రోడ్ల నిర్మాణమునకు, మరియు రెడ్డిపల్లి పంచాయతీలో 20 లక్షల రూపాయలకు సి.సి రోడ్లు, రంగంపల్లి పంచాయతీలోని ఉప్పరపల్లిలో 10 లక్షలు వ్యయంతో సిసి రోడ్లు కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మాజీ అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు, యూనిట్ ఇంచార్జ్ రంగారెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, మారోతు మల్లికార్జున, దేవినేని శ్రీరాములు,గురు స్వామి నాయుడు,చెంగయ్య నాయుడు, గొంది రామచంద్రయ్యనాయుడు, శంకర్ రెడ్డి నాగేశ్వర్ నాయుడు, కర్ణంరాజా నాయుడు,బీమిశెట్టి నారాయణ, తిప్పాయిపల్లి భార్గవ, కృష్ణారెడ్డి, శివయ్య నాయుడు నాగేశ్వరరావు, పెంచలయ్య నాయుడు, జీ.కే సుబ్బారెడ్డి, పోలు ప్రేమ కుమార్, మరియు ఎన్. డి.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాతో మూడు ముక్కలాట ఆడుతున్న ముఖ్యమంత్రి

పీలేరు మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు ముక్కలాట ఆడుతున్నారు. రాను రాను టిడిపి లో అసంతృప్తి పెరుగుతున్నది 2014 తెలంగాణ ఏపీ రాష్ట్ర విభజన జరిగింది. ఏపీలో ఉన్న 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేయుటకు 4/4/2022లో ప్రభుత్వం ప్రకటించినది. 42 పార్లమెంట్ స్థానాలలో 17 స్థానాలు తెలంగాణకు, 25 ఆంధ్ర రాష్ట్రానికి వచ్చాయి. వాటి స్వరూపాలు మారలేదు. పార్లమెంట్ నియోజకవర్గం 1952 లో ఏర్పడింది ఈ పార్లమెంట్ పరిధిలో రాజంపేట రైల్వే కోడూరు రాయచోటి పీలేరు మదనపల్లి తంబళ్లపల్లి నియోజకవర్గాలు ఉన్నాయి. ఇటీవల పుంగనూరు నియోజకవర్గాన్ని రాజంపేటకు కలిపారు. 4/4/2022లోనే రాయచోటి కేంద్రంగా అన్నమయ్య జిల్లాగా ప్రభుత్వం ప్రకటించినది. కలెక్టర్ కార్యాలయం తో పాటు కొన్ని ప్రధాన కార్యాలయాలు రాయచోటి నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో కడప రోడ్డులో భవనాలను నిర్మించారు. పరిపాలన సజావుగా సాగుతున్నది. రెండు సంవత్సరాలకు మునుపు జరిగిన అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో మదనపల్లిలో జిల్లా కేంద్రంగా చేయుటకు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఎన్నికల తర్వాత కూటమికి అసెంబ్లీ సీట్లు 164, 21 ఎంపీ స్థానాలు వచ్చాయి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 9/6/2024 బాధ్యతలు చేపట్టారు. రెండు సంవత్సరముల వరకు పరిపాలన సజావుగా జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారా ఏపీ రాష్ట్రానికి తగినన్ని నిధులు వస్తున్నాయి. అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాజంపేట సెగ్మెంట్లోని రాజంపేటను కడప జిల్లాలో రైల్వే కోడూరు ను తిరుపతి జిల్లాలో రాయచోటిని జిల్లా కేంద్రం పేరుతో అన్నమయ్య జిల్లా కేంద్రం పేరుతో మదనపల్లి కి మార్చారు గత డిసెంబర్ 30వ తేదీన మదనపల్లి కేంద్రంగా కార్యాలయాలలో అధికారులు బాధితులు చేపట్టారు. ఈ మూడు నియోజకవర్గాలకు చెందిన టిడిపి కార్యకర్తలతో పాటు పార్టీ శ్రేణులు కూడా నిరసన తెలిపారు. రాజంపేట అసెంబ్లీ స్థానం వైసీపీకు రైల్వే కోడూరు స్థానం జనసేనకు రాయచోటి స్థానం టిడిపికి వచ్చాయి. ఈ మూడు నియోజకవర్గాలలో పార్టీలతో పని లేకుండా రాయచోటిలోనే అన్నమయ్య జిల్లాలోనే రాజంపేట కోడూరు రాయచోటి ఉండాలని నాయకులతోపాటు కార్యకర్తలు, వ్యాపారస్తులు నిరసనలు తెలిపారు .

## మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించిన ముక్కా రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి . ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ దేశానికి చూపిన సత్యం ,త్యాగం ,అహింసా మార్గాలు నేటి తరానికి కూడా మార్గదర్శకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని ప్రతి ఒక్కరూ సంకల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర ,పోకల సుబ్రహ్మణ్యం ( మణి) కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని గాంధీజీకి నివాళులు అర్పించారు.

## హ్యాపీ కిడ్స్ పాఠశాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభం



సిద్ధవటం మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలం మాధవరం-1 పరిధిలోని హ్యాపీ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ కుడుముల అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల సర్వాంగ అభివృద్ధి లక్ష్యంగా క్రీడా పోటీలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 11వ. బెటాలియన్ కమాండెంట్ కే.ఆనంద రెడ్డి, సిద్ధవటం ఎస్సై మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ, క్రీడల ద్వారా శారీరక దృఢత్వం,క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందుతాయని తెలిపారు. పోటీల్లో వివిధ వయస్సు వర్గాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరుగు పందెం, లాంగ్ జంప్, క్రికెట్, ఖో-ఖో,కబడ్డీ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.

## కారులో చెలరేగిన మంటలు అదుపు చేసిన అగ్నిమాపక శాఖ



పీలేరు మేజర్‌న్యూస్ : పీలేరులోని నెహ్రూ వీధికి చెందిన యం. చంద్రకుమార్ రెడ్డి తన సొంత పనుల నిమిత్తం తన సొంత వాహనంలో కుటుంబ సభ్యులతో కలిసి పీలేరు నుండి మదనపల్లికి శుక్రవారం సాయంత్రం 4:00కు బయలుదేరారు. దారి మధ్యలో బైపాస్ రోడ్డు డిగ్రీ కాలేజ్ సమీపం వద్ద కారులో ఉన్నట్టుండి మంటలు చెలరేగాయి. గమనించిన చంద్రకుమార్ రెడ్డి తన కారును పక్కకు నిలబెట్టి కుటుంబ సభ్యులందరినీ కారులో నుంచి బయటకు తీసుకొచ్చారు. వెనువెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని కారులో చెలరేగుతున్న మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక కార్యాలయంలోనే మదనపల్లి జిల్లా అగ్నిమాపక అధికారి ఆదినారాయణ రెడ్డి ఆ సమయంలో అక్కడే ఉన్నారు. వారితో పాటు వారి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేసినట్లు స్థానిక అగ్నిమాపక అధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఆఫీసర్ హేమాద్రి ,చలపతి, డ్రైవర్ కుశలన్, ఫైర్ మెన్ జాకీర్ ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డే నిర్వహించిన సచివాలయ సిబ్బంది



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరం కొండయ్యపల్లి సచివాలయం పరిధిలోని నెహ్రూ నగర్ ప్రాంతం లో శుక్రవారం జోనల్ మలేరియా కార్యాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు సంయుక్తంగా డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు డెంగ్యూ , మలేరియా, వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. అయ్యా ప్రాంతాలను క్షుణ్ణంగా తానిఖీ చేసారు. ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సుజాత, మహబూబ్బి, ఆశ కార్యకర్తలు అరుణ, మనోరమ, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న చెన్నూరు పెన్నా నది తీరంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

**చెన్నూరు, మేజర్‌న్యూస్: :** మండల కేంద్రం చెన్నూరు పెన్నా నది హైవే వంతెన ప్రక్కన, ఖాజీపేట మండలం ఆంజనేయపురం గ్రామ పరిధిలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 1వ తేదీన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చెన్నూరుకు చెందిన దివంగత పొట్టి పాటి నాగ సుబ్బారెడ్డి (పైల్వాన్) మరియు దాతల సహకారంతో నిర్మితమైన ఈ దేవాలయంలో స్వస్తి శ్రీ చాంద్రమానేన విశ్వావసు నామ సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమి (ఆదివారం) రోజున చెన్నూరుకు చెందిన పలువురు ఆధ్యాత్మిక వ్యక్తుల ఆధ్వర్యంలో ఈ వ్రత కార్యక్రమం జరుగనుంది. ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్నట్లుగానే ఈ ఏడాదీ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఖాజీపేట, చెన్నూరు మండలాల పరిధిలో పెన్నా నది ఉత్తర తీరాన ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వెలసి ఉండటం అరుదైన విషయమని, ఈ పవిత్ర స్థలంలో స్వామి దర్శనం భక్తులకు పుణ్యప్రదమని నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో తెల్లవారుజామున ఉదయం 5 గంటలకు వేద పండితులు కమలాకర్ స్వామి చేతులమీదుగా సుప్రభాత సేవ నిర్వహించనున్నారు. అనంతరం మూలమూర్తులకు ప్రత్యేక అభిషేక పూజలు, పూలతో అలంకరణ జరుగుతుంది. ఉదయం 9 గంటల నుంచి వేద మంత్రోచ్ఛారణలతో ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నారు. వ్రతంలో



పాల్గొన్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుంది. సామూహిక వ్రతంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి రావాలని, టెంకాయ, తులసి మాల, ఆవు పాలు వెంట తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. భక్తులు నిర్ణీత సమయానికి ముందే ఆలయానికి చేరుకోవాలని కోరారు.

## దోమల నియంత్రణ - మనందరి భాధ్యత

### సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలోని రోటరీపురం లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే విస్తృతంగా నిర్వహించి దోమకాటు వలన వచ్చు వ్యాదుల గురించి అవగాహనా కల్పించడమైనది.సర్వే సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నారా అనే విషయాన్ని విచారించి, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటి ప్రాంగణాలు, నీటి ట్యాంకులు, కుండీలు, డ్రమ్ములు వంటి చోట్ల నిల్వ నీటిలో దోమల లార్వా ఉన్నాయా లేదా అన్నది పరిశీలించి, లార్వా నిర్మూలన కొరకు అబేట్ పిచికారీ చేయడమైనది. ఈ కార్యక్రమములో సిద్దయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వృద్ధి అధికంగా ఉంటుంది. అందువల్ల ప్రజలు తమ ఇళ్లలో నిల్వ నీటిని తరచుగా ఖాళీ చేయాలి, నీటి ట్యాంకులకు మూతలు పెట్టాలి, దోమల నుండి రక్షణ కోసం దోమ తెరలు వాడాలి అని సూచించారు. అలాగే, జ్వరం వచ్చినప్పుడు తక్షణం ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు సిద్దయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సోమ లింగారెడ్డి, సావిత్రి, ఆశా కార్యకర్తలు మేరీ పద్మజ, ఇందిరాదేవి పాల్గొన్నారు.

## జాతిపిత సేవలు మరువలేనివి



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ గారి సేవలు దేశచరిత్రలో మరువలేనివని, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ఆయన అవలంబించిన అహింసా సిద్ధాంతం ప్రపంచానికే ఆదర్శమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మూలవంక (ఉర్దూ) ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి అన్నారు. మహాత్మా గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు మహమ్మద్ మునీం గాంధీజీ జీవిత చరిత్రను వివరిస్తూ ఏర్పాటు చేసిన 100 చిత్రపటాల ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీతో పాటు ఇతర స్వాతంత్ర్య సమరయోధుల జయంతులు, వర్ధంతులు నిర్వహించడం ఆనందదాయకమని, ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు దేశ నాయకుల సేవలు, ఆశయాలు తెలియజేసే అవకాశం కలుగుతుందన్నారు. ఈ చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు మహమ్మద్ మునీంని ఆమె అభినందించారు. ఈ చిత్ర ప్రదర్శనను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇర్షాద్, సతీష్, ఖదీరుద్దీన్, నజీర్ భాష, రామకృష్ణంరాజు, షీల, షాహిన్, సాబీరా పర్వీన్, సనోబర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం..చదువులో ఉన్నతం

### జనసేన నేత దాసరి రవిశంకర్
### గ్రూప్-2 విజేత అనిత కు ఘన సత్కారం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మట్టిలో మాణిక్యంలా వికసించి చదువులో ఉన్నతంగా రానించిన గ్రూప్- 2 ఫలితాల విజేత నల్లబోతుల అనిత ని, జనసేన పులివెందుల నియోజకవర్గం సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ అభినందించారు. శుక్రవారం స్థానిక శ్రీరామనగర్ ప్రాంతానికి చెందిన అనిత ని కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదరికం నుంచి వచ్చి కఠినశ్రమ, ఏకాగ్రతతో ఉన్నత విద్య అభ్యసించి.. గ్రూప్-2 ఫలితాల్లో నల్లబోతుల అనిత విజేతగా నిలవడం గర్వించదగ విషయమన్నారు. అనితకు తల్లిదండ్రులు లేకపోయినా భర్త శ్రీనివాసులు, అత్త మామ ల సహకారంతో అధ్భుతమైన ఫలితం సాధించి రాష్ట్ర ప్రభుత్వ ట్రెజరీ విభాగంలో డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలిపారు. భవిష్యత్ లో ఉద్యోగ రీత్యా మంచి పేరు తెచ్చుకొని.. గ్రూప్-1 వంటి పోస్ట్ లు సాధించేలా కృషి చేయాలని సూచించారు. అలాగే ఈ విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆంజనేయులు, నాగమల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ విసిట్ పౌల్ట్రీ ఫామ్ సందర్శన



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** హిమాద్రిపురం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సింహాద్రిపురం లో 9వ తరగతి విద్యార్థులకు జీవశాస్త్రం సబ్జెక్ట్ లోని పశుపోషణ అధ్యాయాన్ని మరింత స్పష్టంగా, ప్రాక్టికల్ గా అర్థమయ్యేలా చేయడానికి లావనూర్ గ్రామం సమీపంలో ఉన్న పౌల్ట్రీ ఫామ్‌కు ఫీల్డ్ విసిట్ నిర్వహించడం జరిగింది. ఈ ఫీల్డ్ విసిట్ ద్వారా విద్యార్థులు పుస్తకాల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకునే అవకాశం పొందారు. పౌల్ట్రీ ఫామ్‌లో కోళ్ల పెంపకం విధానం, ఫామ్ ఏర్పాటు చేసే విధానం, ఆహార నిర్వహణ, శుభ్రత, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలను ఫామ్ యజమాని సత్య రెడ్డి మరియు ఉపాధ్యాయులు వివరించారు. ఫీల్డ్ విసిట్‌లో ముఖ్యంగా పౌల్ట్రీ ఫామ్ ఏర్పాటుకు అవసరమైన స్థలం, సౌకర్యాలు కోళ్ల రకాలు బ్రాయిలర్, లేయర్ కోళ్లు కోళ్లకు ఇవ్వాల్సిన ఆహారం, నీటి సరఫరా వ్యాధులు, నివారణ చర్యలు పౌల్ట్రీ రంగంలో ఎదురయ్యే సమస్యలు మరియు పరిష్కార మార్గాలు. ఉపాధి అవకాశాలుగా పౌల్ట్రీ పరిశ్రమ ప్రాముఖ్యత గురించి తెలిజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ సతీష్ ప్రభు , జీవశాస్త్ర ఉపాధ్యాయులు సూర్యచంద్ర రెడ్డి , జయప్ర కాశ్ రెడ్డి పద్మనాభ రెడ్డి పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలకు సమాధానాలు చెబుతూ, పాఠ్యాంశాన్ని జీవన నైపుణ్యాలతో అనుసంధానం చేసి వివరించారు.

## దువ్వూరు మండలంలో నేడు 7123 మందికి పింఛన్లు పంపిణీ

### - 3 కోట్ల3 లక్షల27వేల రూపాయలు - ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకరోజు పింఛన్లు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. నేడు దువ్వూరు మండలంలో 7123 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దువ్వూరు మండలంలోని 15 గ్రామ సచివాలయాల యందు 7123మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు మూడు కోట్ల 3 లక్షల 27 వేల రూపాయలు పంపిణీ చేనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. 130 మంది సచివాలయ సిబ్బందితో నేడు శనివారం ఉదయం 7 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలో పింఛన్దారులు ఇంటి వద్దనే ఉండి పింఛన్లు తీసుకోవలసినదిగా ఎంపీడీవో సూచించారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ఎస్టియూ దశల వారి ఉద్యమాలలో భాగంగా తహసీల్దార్‌కు వినతి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలకు సంబంధించి ఎస్టియు దశలవారీగా ఆందోళనల్లో భాగంగా పులివెందుల మండల తహసీల్దార్ నజీర్ కి వినతి పత్రం సమర్పిస్తున్న పులివెందుల మండల ఎస్టియు అధ్యక్షులు బి.వి. రమణారెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి కె.మధుసూదన్ రెడ్డి మరియు ఎస్టీయూ నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



గాలివీడు,మేజర్ న్యూస్; రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పెంచనర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎస్ టి యు మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్టియు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు స్థానిక తాసిల్దార్ కు వినపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి మంజూరు చేయాలని, ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను పే స్లిప్పులు చూపించి వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 మేరకు 2004 సెప్టెంబర్ ఒకటికి ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసులు మరియు ఇతర శాఖల ఉద్యోగులకు ఓ పి ఎస్ ను తక్షణమే అమలు చేయాలినీ, పదవి విరమణ చేసిన ఉద్యోగులకు ఉద్యోగ విరమణ చేసిన మరుసటి రోజుని పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని అలాగే తమకు రావలసిన నాలుగు డిఏలను వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల శాఖ ప్రధాన కార్యదర్శి నాగరాజు నాయక్ ఉపాధ్యాయులు రమణారెడ్డి, నాగరాజు, మున్వర్ భాష, గౌస్ ముదిన్, రమేష్ నాయక్, చక్రీధ రెడ్డి, కుసుమ, సునీతపాల్గొన్నారు.

## హెచ్ఐవీ నివారణ మన అందరి బాధ్యత




గాలివీడు,మేజర్ న్యూస్; హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ మన అందరి బాధ్యత అని పి సి ఎస్ ఎస్ ప్రాజెక్టు మేనేజర్ స్వాతి తనకి ఎస్ఐ నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ (పీసీఎస్ఎస్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ఎయిడ్స్పై స్థానిక పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీఎస్ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టి. స్వాతి మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుందో, ఎలా వ్యాపించదో, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై వివరించారు. అలాగే ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత, చిన్నచూపు లేకుండా సమాజంలో వారిని సమానంగా చూడాలని, కలిసిమెలిసి జీవించే విధంగా సహకరించాలని ఆమె కోరారు. హెచ్ఐవీ/ఎయిడ్స్తో పాటు ఇతర సుఖవ్యాధులపై అవగాహన కల్పిస్తూ, కండోమ్ వినియోగ ప్రయోజనాలు, ఎయిడ్స్ యాక్ట్--2017, ఏఆర్టి మందులు, ఏపీఎస్ఏసీఎస్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి వివరించారు. ఎస్ఐ నరసింహారెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవీపై సరైన అవగాహన కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓఆర్డబ్ల్యూ అంజనమ్మ పాల్గొన్నారు, పోలీసులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పై ప్రతి రైతుకు న్యాయం.. తాహసిల్దారు శ్రీనివాసులు




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని ప్రతి భూ సమస్యను క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తానని తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత నూతన పట్టాదార్ పాస్బుక్కుల సమావేశాలలో వచ్చిన సమస్యలపై మా అధికారులు రైతులను సమన్వయపరిచి పరిష్కార మార్గానికి సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. భూ సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆదేశాలతో చొరవ చూపిస్తున్నట్లు చెప్పారు. ఈ సమీక్షలో ఆర్ఐ ముద్దుకృష్ణ, మండల వీఆర్వోలు,టిడిపి నాయకులు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# బాలికల విద్య,బాల్య వివాహాల నిషేధంపై ప్రజలకు అవగాహన

**- పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ముగిసిన బాలిక దినోత్సవ క్యాంపెయిన్**




మదనపల్లె,మేజర్ న్యూస్ : పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బాలిక దినోత్సవం క్యాంపెయిన్ శుక్రవారంతో ముగిసింది. పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ ఆదేశాల మేరకు పోర్డ్ సంస్థ బృందం బాలికల భవిష్యత్తుకు విద్య అవసరంపై సంపూర్ణ అవగాహన కల్పించడంతోపాటు బాల్య వివాహాల నిషేధంపై ప్రజలను చైతన్య వంతులను చేశారు. క్రై సంస్థ సహకారంతో పోర్డు సంస్థ ప్రతిష్టాత్మకంగా మదనపల్లె పట్టణంలో 9 కాలనీల నందు జాతీయ బాలికా దినోత్సవం క్యాంపెయిన్ విజయ వంతంగా పూర్తిచేశారు. అందులో భాగంగా చివరి రోజు అయిన శుక్రవారం శివాజీ నగర్ నందు స్థానిక ప్రజలకు 18 సంవత్సరాలు నిండే వరకు అమ్మాయిలు చదువును కొనసాగించేలా ప్రోత్సహించాలని,18 ఏళ్ళు నిండిన అనంతరమే బాలికలకు వివాహ ప్రయత్నం చేయాలని,అంతకు ముందు ఎట్టి పరిస్థితల్లోను పెళ్లి చేయరాదన్న విషయాన్ని బలంగా ప్రజలకు అవగాహన కల్పించారు. బాలికలను బాలురులతో సమానంగా విద్య,వైద్యం,ఆహారం అందించడంలో వ్యత్యాసం లేకుండా చూడాలని చైతన్య పరిచారు. ఆనంతరం తల్లిదండ్రులు చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,సిబిఓ మెంబర్స్, పోర్డ్ సంస్థ సిబ్బంది సుభాషిని, జయలక్ష్మి, స్వర్ణ, అల్తాఫ్,న రసింహులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చండి.. ఎస్టియు నాయకులు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఎస్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు తాసిల్దార్ శ్రీనివాసులు కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షన్ దారులకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని, 12వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేసి 30% మధ్యం తర భృతి చెల్లించాలని, పెన్షన్ దారుల ఆర్థిక బకాయిలు చెల్లించాలని, సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేయాలన్నారు, ఉద్యోగ విరమణ చేసిన మరుసటి రోజు పెన్షన్ చెల్లించాలని, నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని ఇంకా పలు సమస్యలపై ఎస్ టి యు అధ్యక్షులు యాసనుల్లా, వెంకట నరసప్ప, రెడ్డప్పరెడ్డి, రమేష్రెడ్డి, ప్రవీణ్కుమార్ రెడ్డి, సాంబశివ, సత్యనారాయణ, సుధాకర్, మెహరీన్, సిని, రిత్విక సవేరి ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు.

## చెరువు కట్టపై అక్కదేవతల వైభవంగా మండల పూజ



పెద్దతిప్ప సముద్రం: మేజర్ న్యూస్ : మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరూ పాక్షేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ప్రత్యక పూజలు వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి చెరువు కట్టపై అక్కదేవతల మండల పూజ. అదేవిధంగా సాయంత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం. వివిధ పూజలతో పాటు మహా మంగళహారతి పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.

# ఎన్.సీ.సీలో శిక్షణ పొందితే భారత సైన్యవిభాగాల్లో ఉద్యోగ అవకాశాలు



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎన్.సీ.సీ మరియు అసోసియేట్ ఎన్.సీ.సీ ఆఫీసర్ (ఏఎన్వోల) సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు మరియు కళాశాల నుంచి 250 మందికిపైగా ఎన్సీసీ,ఏఎన్వోలు మరియు క్యాడెట్లు పాల్గొన్నారు. ఈ సమావేశానికి చిత్తూర్ 35 (ఎ) బెటాలియన్ ఎన్సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్.వి మోనిస్ మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పి.లోగనాథన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్నల్ ఎన్.వి.మోనిస్ క్యాడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ నైపుణ్యాల అభివృద్ధి మరియు యువత సామాజిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాల్గొనాల్సిన అవసరాన్ని వివరించారు. లెఫ్టినెంట్ కల్నల్ పి.లోగనాథన్ సాయుధ దళాల్లో ఉన్న వివిధ కెరీర్ అవకాశాలపై విలువైన మార్గదర్శకత్వాన్ని అందించారు. ఎన్.సీ.సీలో శిక్షణ పొందిన విద్యార్థులకు భారత సైన్య విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని. ఎన్.సీ.సీ సి సర్టిఫికేట్స్ ఉన్నవారు ఇండియన్ ఆర్మీ,ఇండియన్ నేవీ,ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లోని కొన్ని పోస్టులకు రాత పరీక్ష లేకుండా లేదా ప్రత్యేక ప్రవేశాల ద్వారా ఎంపికకు అర్హులవుతారన్నారు. నేటి ఆధునిక సైన్యంలో డ్రోన్లు,రాడార్లు,శాటిలైట్లు,సైబర్ సెక్యూరిటీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతిక పరికరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని,గ్రామీణ ప్రాంత ఎన్.సీ.సీ విద్యార్థులకు క్యాంపులను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్.సీ.సీ క్యాడెట్లలో సమస్యలను త్వరగా పరిష్కరించే సామర్థ్యం,కొత్త విషయాలను అర్థం చేసుకునే శక్తి,నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి పలమనేరు ఎస్.వి.సిఆర్,చిత్తూర్ పి.వి.కే.యెన్,పుంగనూరు ఎస్ఆర్జిడిసి మరియు మదనపల్లి బి.టి కాలేజీ ఎన్.సీ.సీ విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి,గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,మిట్స్ ఎన్.సీ.సీ కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్,మిట్స్ ఎన్.సీ.సీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు,యువతుల రక్షణకు శక్తి కవచం



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో మహిళల భద్రత,చిన్నారుల రక్షణే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లావ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో శక్తి బృందాలు మరియు స్థానిక పోలీసులు భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సమాజంలో వేగంగా విస్తరిస్తున్న సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల వినియోగం మరియు సామాజిక రుగ్మతలపై ప్రజలను చైతన్య పరిచారు. మహిళలు,విద్యార్థినుల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించాయి. ఆపద సమయంలో శక్తి యాప్ ఏవిధంగా రక్షణగా నిలుస్తుందో ప్రత్యక్షంగా వివరించారు. ఆకతాయిల వేధింపులకు గురైనా,అపరిచిత వ్యక్తుల నుండి ఇబ్బందులు ఎదురైనా సంకోచించకుండా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు సామాజిక నేరం: గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను పోలీసులు వివరించారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా వారి భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మత్తుకు దూరంగా...చదువుకు దగ్గరగా : యువతను పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల వినియోగంపై ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల జీవితాలు ఎలా చిన్నాభిన్నమవుతాయో వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గుర్తుతెలియని లింక్లను క్లిక్ చేసి వ్యక్తిగత సమాచారాన్ని,నగదును పోగొట్టుకోవద్దని సూచించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో పలువురు పోలీసు అధికారులు, శక్తి బృందాలు అవగాహన కల్పించారు.

## అంగరంగ వైభవంగా మారయ్య గారి పల్లిలో కుటాలమ్మ తిరుణాల



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్; ఒంటిమిట్ట మండలం. గ్రామపంచాయతీ లోని.మారయ్య గారి పల్లిలో శుక్రవారం కుటాలమ్మ తిరుణాలను ఆలయ వ్యవస్థాపకులు పుట్టంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా గర్భాలయంలోని కుటాలమ్మ మూలవిరాట్ విగ్రహానికి అభిషేకాలు చేసి, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు తొడిగి అలంకరించారు. యాగశాలలో ప్రత్యేక హోమాలు చేశారు.తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి. దమకర్ రెడ్డి. సుంకేసుల భాష. నాగరాజు అధిక సంఖ్యలో సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఫలితాలు సాధించాలి.. స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి విద్యలో ప్రతిభ కనపరిచి ఉన్నత స్థాయికి చేరి దేశ భవిష్యత్తుకు మణిహారంగా నిలవాలని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం ఆదర్శ పాఠశాలలో జరిగిన టెన్త్ విద్యార్థులు ఫేర్వెల్ డే లో పాల్గొని మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రగతి సోపానానికి నాంది పలకాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు క్రీడలు, క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవం మీ భవిష్యత్తుకు కవచంగా నిలుస్తుందన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా టెన్త్ విద్యార్థులకు అధ్యాపకులు, విద్యార్థులు ఫేర్వెల్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ త్యాగరాజు, ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవోలు ప్రసాద్, మారుతి కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ జయప్రద, వైస్ చైర్మన్ గులాం భాష, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జిలు బేరి శ్రీనివాసులు, కాల నారాయణ, నరసింహులు, నరేంద్ర, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐ గా అనిల్ కుమార్ బాధ్యతల స్వీకరణ



కలికిరి మేజర్ న్యూస్: కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ నూతన సి ఐ గా ఎస్.అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు సిఐ గా విధులు నిర్వహించిన రామచంద్ర బదిలీపై అనంతపురం డిఐజి కార్యాలయంలో వి అర్ కు వెళ్లారు. ఆయన స్థానంలో అనిల్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలికిరి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇంతకు ముందు కూడా కలికిరి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన అనుభవం వున్నదని, ఈ ప్రాంతంలోని సమస్యలు, ప్రజల అవసరాల పై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ఈ అనుభవాన్ని ఉపయోగించి పోలీస్––ప్రజల మధ్య మరింత సమన్వయం పెంచేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. జూదం, కోడి పందాలు, సారాయి లాంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడే అసాంఘిక శక్తుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకుంటామని, భద్రతతో కూడిన మెరుగైన పోలీస్ సేవలు అందించడమే తన లక్ష్యమని, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు చేపడతామని ఆయన భరోసా ఇచ్చారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపు - మహాత్మా గాంధీకి నివాళి,ప్రతిజ్ఞ**




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి తీసుకొచ్చిన కొత్త పథకం కూలీల పొట్టకొడుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఆరోపించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.శుక్రవారం మదనపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలేసి వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఉపాధి చట్టాన్ని కాపాడుకుంటామని,కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా కొత్త చట్టాన్ని రద్దు చేయిస్తామని ఈసందర్భంగా ఆయన ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ జనవరి 30వ తేదీ మహాత్మా గాంధీని మతోన్మాదులు హత్య చేసిన రోజని,ఆ మతోన్మాద వారసులే ఈ రోజున దేశాన్ని పాలిస్తూ మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేశారని ధ్వజమెత్తారు.ఉపాధి హామీ పథకం చట్టం స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టం వలన కూలీలకు పనులు కుదించబడతాయని, రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా ఉంటుందని ఫలితంగా ఉపాధి లేక వ్యవసాయ కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు.వందరోజుల పనిని 120 రోజులుగా కొత్త చట్టంలో తీసుకొచ్చామని చెబుతున్న ప్రభుత్వం దానికి ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాల్సిన అవసరం ఏముందిని,జీవో జారీ చేస్తే సరిపోతుంది కదా అని ప్రశ్నించారు.పాత చట్టంలో 100 శాతం నిధులు కేటాయిస్తే కొత్త చట్టంలో 60 శాతం కేటాయించి మిగిలిన 40 శాతం ప్రభుత్వాలు భరించాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుందన్నారు.100 శాతం నిధులు ఉన్నప్పుడు కూలీలు చేసిన ఉపాధి పనులకు నెలల తరబడి కూలీ డబ్బులు ఇవ్వలేని ప్రభుత్వం 60 శాతం నిధులు కేటాయిస్తే ఎలా కూలీలకు డబ్బులు వస్తాయని ప్రశ్నించారు.కాబట్టి ఉపాధి చట్టాన్ని రద్దు చేయటం అంటే ప్రభుత్వం కూలీలకు ఉపాధి లేకుండా చేయడమేనన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రభాకర్ రెడ్డి,నాగరాజు,నరసింహ,ఆటో యూనియన్ నాయకులు రెడ్డెప్ప,మున్సిపల్ యూనియన్ నాయకులు రామకృష్ణ,రాజు, తులసమ్మ, కృష్ణయ్య, ఆఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యే ఉజ్వల భవిష్యత్తుకు పునాది




కలికిరి మేజర్ న్యూస్: విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు ఉమ్మడి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి అన్నారు. కలికిరి బాలికోలన్నత ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఆయన సాక్షి స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షి స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి, పుట్టిన ఊరుకు, తల్లిదండ్రులకు, విద్య బోధన చేసిన గురువులకు, విద్యనభ్యసించిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఉత్తమ చదువుతోపాటు, మంచి నడవడిక తో పాటు, సత్ప్రవర్తనతో, ఎంతో క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వేంపల్లి బావాజీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వేంపల్లి ఖాదర్ భాష, దూదేకుల సంఘం అధ్యక్షులు నజీర్, మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ఫౌండేషన్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ



నందలూరు మేజర్ న్యూస్: ఏకలవ్య ఫౌండేషన్ రాజంపేట శాఖ నిర్వహించిన పోటీలలో మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లె వెంకటరమణ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కార్యక్రమనిర్వహణ బాధ్యులు నాగిశెట్టి లక్ష్మీనారాయణ ఈ పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా "వంటిల్లే... వైద్యశాల" పేరుతో విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్ ఇచ్చారు. సీనియర్స్ విభాగంలో రూప శ్రీ, ప్రణీత్, నజీరాబాను, జూనియర్స్ విభాగంలో రూహిఖానం, మాళవిక, నాగేశ్వరి, ఆరిఫా సిద్దిఖీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులను సాధించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలకు చెందినటువంటి అందరు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అన్ని తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎం . జే. పి.గురుకుల పాఠశాలలో డ్రై డే- ఫ్రై డే కార్యక్రమం




నందలూరు మేజర్ న్యూస్; మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా నందలూరు మండల నందలూరు సచివాలయ పరిధిలోగల మహాత్మా జ్యోతి భా పూలే గురుకుల పాఠశాలో విద్యార్థినిలకు పరిశుభ్రత పరిరక్షణ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ కుమార్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఇంతియాజ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టి వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, మరియు సిద్దపట్టం సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు వారి ఆధ్వర్యంలో అయోడిన్ లోపం, స్పర్శ (లెప్రసి గురించి )కీటక జనత వ్యాధులు గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు ,ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో గ్రామమునందు మరియు పట్టణ ప్రాంతం నందు ప్రజలందరూ కూడా తప్పనిసరిగా పాటించాలని, దోమలకు నిలువైన ప్రదేశాలను గుర్తించి ఆరోగ్య కార్యకర్త యాప్ లో నమోదు చేయాలని సూచించారు.నీరు నిలువున్న ప్రదేశాలను గుర్తించి పిచికారి చేయాలని మెడికల్ ఆఫీసర్ తెలియజేశారు.అలాగే ప్రతి ఒక్క కుటుంబం కూడా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలియపరిచారు. సి హెచ్ ఓ వెంకటనారాయణ మాట్లాడుతూ లెప్రసీ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సరైన సమయంలోనే చికిత్స అందించడం వల్ల ప్రథమంలోనే నివారించవచ్చునని తెలియపరిచారు. ఇంతియాజ్ గారు మాట్లాడుతూ ప్రతి కుటుంబము అయోడిన్ ఉప్పుని వాడటం వల్ల వారికి బుద్ధిమాంద్యము ను నివారించవచ్చునని తెలియపరిచారు. సిద్ధపటం సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బరాయుడు, మండల సూపర్వైజర్ సునీల్, హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్ రెడ్డి, ఎం ఎల్ఆరిఫ్ బాబు, ఎ న్ మ్ అంజనమ్మ,ఆశా కార్యకర్త రేణుక దేవి, లక్ష్మిదేవి మరియు విద్యా బృందము కూడా పాల్గొన్నారు.

## పార్లమెంటు స్థాయిలో విద్యార్థులకు వకృత్వం పోటీలు



నందలూరు మేజర్ న్యూస్: స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కాట్ గ్రూప్ నందలూరు అధ్వర్యంలో క్రీ "శే " డాక్టర్ అరిగె సుబ్రహ్మణ్యం అన్నమాచార్య యూనివర్సిటీ రాజంపేట వారి జ్ఞాప కార్థం రాజంపేట పార్లమెంట్ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులు వకృత్వం పోటీలు శుక్రవారం ఉదయం విస్డం హై స్కూల్, అవరణలో ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమనికి యన్. శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు జడ్పీహచ్ స్కూల్, నందలూరు. లయన్ ఐతీ"కూర మణి యాదవ్, అధ్యక్షులు, మానవతా సేవా సంస్థ వ్యవస్థపకుడు, లయన్స్ క్లబ్, నందలూరు. సమ్మెట ఉమామహేష్ డైరెక్టర్, శ్రీ అన్నమాచార్య హై స్కూల్ వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఇటువంటి పోటీలలో విద్యార్థులను ప్రోస్తహించడం మంచి పరిణామం అని అన్నారు. కార్యక్రమంలో సభ్యులు నరసింహ సాయి, రూపేష్, జయ కుమార్, రెడ్డి శేఖర్ బాబు, యమ్. జస్వంత్, మునగు స్కాట్ సభ్యులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వ సేవలన్నింటినీ వాట్సాప్ లోనే.. ఎంపీడీవో హరినారాయణ

ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని బురకాయలకోట పంచాయతీలో శుక్రవారం మండల అభివృద్ధి అధికారి హరి నారాయణ ఆధ్వర్యంలో వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రియల్‌టైమ్ గవరెన్స్ సొసైటీ(ఆర్టీజీఎస్).. మనమిత్ర కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సేవలన్నింటినీ వాట్సాప్ లోనే అందిస్తోంది. ఆండ్రాయిడ్ ఫోన్‌లో 9552300009కు మెసేజ్ చేస్తే చాలు. ఇలా ఇప్పటికే దాదాపు 350 ప్రభుత్వ సేవలను అందిస్తున్నారు. కానీ వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో పూర్తి అవగాహన లేకపోవడంతో దీనిని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని అన్నారు. మధ్యవర్తులు, లంచాలు లేని వ్యవస్థను అమలు చేస్తున్నందున ఈ సేవల విధానంపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆర్టీజీఎస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటింటికీ మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌పై విస్తృత ప్రచారం చేస్తున్నామని అన్నారు. ఇకపై ప్రజలు కార్యాలయాలకు వెళ్లకుండా నేరుగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు పొందేలా అలవాటు చేయాలని ఆర్టీజీఎస్ భావిస్తోంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం



స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీ చేసి తరగతులకు హాజరుకాని విద్యార్థులను నమోదు చేసుకున్నారా..మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం మరియు మరుగుదొడ్ల సౌకర్యాలు బోధన హాజరు ఉపాధ్యాయుల బోధనా తీరు, విద్యార్థుల మరియు సిబ్బంది యొక్క వాస్తవ హాజరు శాతం పరిశీలించారు. విద్యార్థులను విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## ఎస్.టి.యు. అధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ.



నందలూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (STU) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి ఆదినారాయణ రెడ్డి ఆర్థిక సహకారంతో నందలూరు, పెనగలూరు, కోడూరు, పుల్లంపేట,రాజంపేట, చిట్వేల్, ఓబుళవారిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన స్టడీ మెటీరియల్ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఈ ఓ నాగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలతో పాటు విద్యార్థుల అభివృద్ధికి యూనియన్ లు కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. గత నెలలో రాష్ట్ర ఉపాధ్యాయ రాష్ట్ర కార్యదర్శి అల్లం అశోక్ కుమార్ కూడా ఉపాధ్యాయులకు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు అని అన్నారు. ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో 597 మార్కులు సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయలు చొప్పున నగదు ఇస్తానని ప్రకటించారు. పాటూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఇచ్చిన మూడు లక్షల రూపాయల మెటీరియల్ ను చక్కగా ఉపయోగించుకుని మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి గారిని అశోక్ కుమార్ గారిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎక్స్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై సుబ్రహ్మణ్యం రాజు నందలూరు మండల అధ్యక్ష కార్యదర్శులు లీలా కృష్ణయ్య లక్ష్మీకాంతమ్మ మార్కండేయ రెడ్డి జిల్లా కౌన్సిలర్లు మోహన్ రాజు షఫీ మహేశ్వర్‌బాబు నరసింహారావు సేలం సుభాష్‌బాబు పాల్గొన్నారు

## గాంధీ వర్ధంతికి నివాళులర్పించిన ఆర్ఎంపీ మరియు ఎం పి డాక్టర్స్



రైల్వేకోడూరు మెజర్ న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు స్థానిక గాంధీ విగ్రహం దగ్గర ఈరోజు గాంధీ వర్ధంతి సందర్భంగా రైల్వే కోడూరు ఆర్ఎంపి మరియు పి.ఎం.పి డాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఆర్.ఎం.పి డాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ మాట్లాడుతూ మనకు స్వతంత్రం రావడానికి మూల కారణం గాంధీగారిని గాంధీ లేకుంటే మనం ఈరోజు స్వతంత్రంగా స్వేచ్ఛగా మాట్లాడే హక్కు గాని ఉండేది కాదని వారు లేనిదే మనం లేమని మనం మన పిల్లలకు వారి గురించి చెప్పాలని వారు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్లు శివయ్య, అనిల్, వాసు సుధా, మనీ ,చంద్ర, రవి ,గురు అందరూ పాల్గొని నివాళులర్పించడం జరిగిందని వారు తెలిపారు.

## మహిళల పై జరిగే నేరాల గురించి అవగాహన



కలికిరి మేజర్ న్యూస్: మహిళలపై జరిగే నేరాల గురించి స్థానిక సిద్ధార్థ పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం అన్నమయ్య జిల్లా, ఎస్పి ధీరజ్ కనుబిల్లి మరియు రాయచోటి డి.ఎస్.పి .కృష్ణ మోహన్ ఆదేశాల మేరకు, కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ.మాబు సాబ్, కలికిరి టౌన్ డ మండలంలోని సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మహిళల పై జరిగే నేరాల గురించి, ఫోక్సో చట్టం గురించి, సైబర్ నేరాల గురించి, మైనర్ డ్రైవింగ్ గురించి, డ్రగ్స్ మరియు గంజాయి వాడకం ఎంత ప్రమాదమోనని, శక్తి యాప్ యొక్క ఉపయోగాల గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది బాబెషా వల్లి, గాయత్రి, శక్తి టీం సభ్యులు రాజేష్, సుధాకర్, శోభ, దుర్గా, కల్పన, స్కూల్ హెడ్ మాస్టర్ సుదానంద రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం




కలికిరి మేజర్ న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడికుర్తి, కలికిరి(మండలం) మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని ఏర్పరచాలని ఎస్ ఎల్ ఏ సి (మండల్ )జనవరి 30-01-2026 నుండి 13-02-2026 వరకు కుష్టు వ్యాధి అవగాహన ప్రచారణ కార్యక్రమం జరుగుతుందని మేడికుర్తి పీహెచ్సీ డాక్టర్ కావ్యగంధ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కావ్య గంధ మాట్లాడుతూ కుష్టి వ్యాధి గురించి ప్రజలలో చైతన్యము అవగాహన కల్పించాలని సూచించారు. స్పర్శ లేని మచ్చలను గుర్తించాలని తెలియజేశారు కుష్టు వ్యాధి శాపము కాదు ఇది మైకో బ్యాక్టీరియా లెప్రై అనే బ్యాక్టీరియా ద్వారా వస్తుందని తెలియజేశారు. ఈ కుష్టు వ్యాధిని ముందుగా గుర్తించడం, చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చును. స్పర్శ లేని మచ్చలు ఉన్న వారందరూ స్వచ్ఛందంగా వైద్య సిబ్బందికి దగ్గర కి వచ్చి పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భానుమర్తి రావు, డిప్యూటీ ఎంపీడీవో మొహమ్మద్ రియాజ్‌ఉద్దీన్, ఏవో బాబు, డాక్టర్. కావ్య గంధ, అన్వేష్, ఫిజియోథెరపిస్ట్,మురళి, సూపర్వైజర్ సుధాకర, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏపీ ఎన్జీవో శివ ,మోహన, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : చిలమకూరులోని ప్రాథమిక ఆరో గ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్, ఫార్మసీ ,ఓపి ,పలు రికార్డులను ఆయన పరిశీలించారు. గర్భిణుల వివరాల నమోదు, ఓపీ తదితర విషయాలను సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవటంతో పాటు సిబ్బంది కూడా తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసిబ్బంది దీర్ఘకాలిక పేషంట్లకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని, సిబ్బంది తీసుకొవాల్సిన పలు విషయాలపై సూచనలు సలహాలు చేశారు. జనవరి 30వ తేదీ నుంచి ఫిబ్రవరి13వ తేదీ వరకు జరుగుతున్న కుష్టి వ్యాధి పై అవగాహన కార్యక్రమం గ్రామసభలు, పాఠశాలలో డ్వాక్రా గ్రూప్ వారికి అవగాహన కలిగించి కుష్టి వ్యాధి కేసులు గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సాయి చరిత రెడ్డి, డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి, మలేరియా సహాయ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## చైతన్య సంస్థను సందర్శించిన అభినవ గానకోకిల భూదేవి




మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రతిష్టాత్మక ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత మదనపల్లి మండలం,అంకిశెట్టిపల్లికి చెందిన గాయని భూదేవి శుక్రవారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను సందర్శించారు. ఇందులో భాగంగా అక్కడ చిన్నారులతో సరదాగా గడిపి ఆశీర్వదించారు. క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్ సంస్థ జ్ఞాపికను అందజేసి పిల్లలకు ఉత్తేజ పూర్వకంగా మెలుగుతున్నందుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం,జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ చరణ్,ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తెలుగు తల్లి వ్యవస్థాపక అధ్యక్షులు నటరాజు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## దాడులు,దౌర్జన్యాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : దాడులు,దౌర్జన్యాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని,ములకలచెరువు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,మాజీ జడ్పీటీసీ,మూడు సార్లు కాంగ్రెస్ పార్టీ తరుపున తంబళ్లపల్లె నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.ఎన్.చంద్రశేఖర్ రెడ్డి సౌమ్యుడు,అజాతశత్రువుగా పేరు వుంది. తంబళ్లపల్లె,మదనపల్లె నియోజకవర్గాలలో మంచి గుర్తింపు వున్న చంద్రశేఖర్ రెడ్డి బిటి కళాశాల పూర్వ విద్యార్థిగా మంచి సత్సంబంధాలు కలిగి వున్నారు. అయితే గురువారం సాయంత్రం మదనపల్లె గొల్లపల్లి సర్కిల్ సమీపంలో ఎంజీ గ్రాండ్ వద్ద రోడ్డు సమీపంలో పార్కింగ్ విషయంలో ఎంజీ గ్రాండ్ యాజమాన్యం దౌర్జన్యంలో గాయపడటం దురదృష్టకరమన్నారు. తమకు తెలిసిన వారి లాడ్జిలో ఫ్రెష్ కావడానికి కారు పార్కింగ్ చేసిన సమయంలో ఎంజీ గ్రాండ్ వారు కార్ టైర్లకు లాక్ చేసిన సందర్భంలో ప్రశ్నించగా హోటల్ నిర్వహకులు లోపలికి పిలిపించి దాడి చేయడం,దుర్భాషలాడటం దౌర్జన్యానికి పాల్పడి దాడి చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇదేనా కూటమి ప్రభుత్వ పెద్దలు ఇచ్చే సందేశమని ప్రశ్నించారు. రోడ్డుపై పార్కింగ్ చేస్తే మొత్తం రోడ్డు కూడా మాదే అనే పద్దతిలో వ్యవహరించడం ఎంత వరకు మంచిదని ప్రశ్నించారు. ఇలాంటి దాడులు కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రికి మంచిది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లె టౌన్ మైనార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ పీర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి చైతన్య,మాజీ టౌన్ సెక్రటరీ మహమ్మద్ అలీ మరియు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కళాజాత



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం ఎద్దులయేని గ్రామంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖాతాదారుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా ఏపీజీబీ కృషి చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏటీఎం నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సేవల గురించి వివరించారు, ఇన్సూరెన్స్ కిమ్స్ గురించి ఆయన ఖాతాదారులకు విశదీకరించారు. కార్యక్రమంలో ఆర్పి రాణి, కళాకారులు వెంకటేశ్వర్లు, రాజు, చిన్ని రాఘవ, ఆదిత్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఎస్టియు ఆధ్వర్యంలో నిరసన



దువ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలైన 12 వ పి.ఆర్.సి సంఘం ఏర్పాటుతో పాటు 30% మధ్యంతర భృతి ప్రకటన, సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు, సరెండర్ లీవ్ బకాయిలు, మెడికల్ బిల్లుల చెల్లింపులు వంటి సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఇచ్చిన పిలుపుమేరకు మూడు దశల ఉద్యమంలో భాగంగా మొదటి దశలో దువ్వూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి, నిరసన వినతి పత్రాన్ని తహసీల్దార్ సంజీవరెడ్డి కి ఎస్టీయు మండల అధ్యక్షులు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి మురళీ కృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర బాబు, మండల గౌరవ అధ్యక్షులు సి. వీరారెడ్డి, సభ్యులు రామయ్య, నాగేంద్ర, తిరుపాలయ్య, దుర్గాప్రసాద్, రమేష్, పట్నాయక్, భాష, నాగరాజు, భాస్కర్, శంకర్, గురుప్రసాద్, షాకీర్, సుబ్బారెడ్డి, ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేయాలి --- ఎస్టీయు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ మేనిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఎస్టీయు నాయకులు కోరారు. శుక్రవారం ఎస్టీయు ఆధ్వర్యంలో ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రొద్దుటూరు డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ వెంటనే 12వ వేతన సవరణ సంఘంను ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి మంజూరు చేయాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు పే స్లిప్పులో చూపించి వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ మెమో నెం.57 మేరకు 2004 సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసులు మరియు ఇతర శాఖల ఉద్యోగులకు ఒపిఎస్ ను తక్షణమే అమలు చేయాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఉద్యోగ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌకర్యాలు చెల్లించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన నాలుగు డిఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుల వేణుగోపాల్ రెడ్డి, జిసిఎం రెడ్డి, అబ్దుల్ కరీమ్, సలీం, కొత్తపల్లి శీను, సుబ్రహ్మణ్యం, ఓబుళరెడ్డి, కోనేటి శ్రీనివాసులు, మోసెస్ రవి, రమణ, వివేకానంద రెడ్డి, కొండయ్య, విజయకుమార్, రాంమోహనరెడ్డి, నందగోపాల్, శ్రీనివాసులు రెడ్డి, చెన్నారెడ్డి, గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని ఎర్రగుంట్ల ఆర్టీసీ బస్టాండ్

## -కనీస సదుపాయాలు కరవు -బస్టాండ్ స్థలం అన్యక్రాంతం -పట్టించుకోని పాలకులు

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల నాలుగు రోడ్ల కూడలిలోని ఆర్టీసీ బస్టాండు అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణం నడిబొడ్డు, కడప-తాడిపత్రి జాతీయ రహదారి పక్కనే బస్టాండు ఉంది. నిత్యం వేలాదిమంది ప్రయాణికులతో ఈ బస్టాండు రద్దీగా ఉంటుంది. బస్టాండు చిన్నదిగా ఉండడం, కూర్చునేందుకు వీలులేని స్థితిలో ప్రయాణికులు చెట్లకిందే నిలబడాల్సి వస్తోంది. టాయిలెట్ సౌకర్యం అధ్వానంగా ఉంది. సులబ్ తరహా మరుగుదొడ్లు నిర్మించాలన్న ప్రతిపాదన హామీలకే పరిమితం అవుతోంది. ప్రస్తుతం ఇక్కడున్న మూత్రశాలకు ఎవ్వరూ వెళ్ళలేని దుర్గంధ వాతావరణం నెలకొంది. 2018లో అప్పటి స్థానిక ఎమ్మెల్యే వీర శివారెడ్డి కృషి మేరకు ప్రభుత్వం ఆర్టీసీ బస్టాండ్ ను రూ.21 లక్షల వ్యయంతో నిర్మించింది. ఇందుకోసం రెవెన్యూ శాఖ 606-బి కుంట పోరంబోకు స్థలంలో రెండు ఎకరాలను కేటాయించింది. సర్వే నెంబరు 606-బిలో 2.77 ఎకరాల కుంట ఉండగా రెండు ఎకరాలను ఆర్టీసీ సంస్థకు కేటాయించినప్పటికీ స్థలాన్ని సద్వినియోగం చేసుకోవడంలో సంస్థ విఫలమైంది. పురపాలిక శాఖ సదరు స్థలాన్ని సొంతం చేసుకునే ప్రయత్నాలు జరిగాయి. మటన్ మార్కెట్ వెలిసింది, అన్న క్యాంటీన్ భవనం ఏర్పాటయింది. పూలు, పళ్ళు వంటి తోపుడు బండ్ల చిరు వ్యాపారుల నుండి గతంలో మున్సిపల్ యంత్రాంగమే డిపాజిట్ల రూపంలో డబ్బులు వసూలు చేసుకుంది. 2.77 ఎకరాల కుంట పోరంబోకు స్థలంలో ఆర్టీసీ, పురపాలికలకు ఎంతెంత స్థలం ఉందో, హద్దులు ఏవో సమాధానం చెప్పేవారు లేరు. ప్రైవేటు వ్యక్తులు కూడా ఇక్కడ స్థలాలను ఆక్రమించుకొని దుకాణాలు తెరిచారు. ప్రభుత్వ స్థలాలు ప్రజలకు మెరుగైన సౌకర్యాల కోసం ఉపయోగపడాల్సి ఉంది. కానీ దురదృష్టవశాత్తు ఇక్కడి



పాలకులు ఆ దిశగా దృష్టి సారించక పోవడంతో ఆర్టీసీ బస్టాండు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని చెప్పవచ్చు. బస్టాండులో ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలు, వందలాది ద్విచక్ర వాహనాలు ఉంటాయి. బస్సుల రాకపోకలకు కూడా ఇబ్బందిగా ఈ వాహనాలు ఉన్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. సీసీ కెమెరాల నిర్వహణ అధ్వానంగా కావడంతో తరచూ జేబు దొంగలు ప్రయాణికుల వద్ద తమ చేతివాటాన్ని ప్రదర్శించడం పరిపాటిగా మారింది. చెట్ల కింద దాతలు ఏర్పాటుచేసిన సిమెంట్ బల్లలపై మద్యం ప్రియులు పడిపోయి దర్శనం ఇస్తారు. పని పాట లేని స్థానికులు కొందరు ప్రయాణికులకు ఉద్దేశించిన కుర్చీలలో కూర్చొని కాలక్షేపం చేస్తూ కనిపిస్తారు. బస్టాండు ప్రాంగణంలోనే బహిరంగ మూత్రశాలగా భావించి వ్యవహరిస్తుండడంతో ఈ ప్రాంతం కంపు కొడుతూ ఉంటుంది. అయినా పాలకులు, అధికారులు స్పందించరు. ఎర్రగుంట్ల పారిశ్రామిక వాడగా ఖ్యాతి గడించినప్పటికీ అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని చెప్పడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదు.

# గ్రూప్-2 లో ఉద్యోగం సాధించిన విజయ సింహారెడ్డిని సన్మానించిన రెడ్యం

ఖాజీపేట మేజర్ న్యూస్ : ఖాజీపేట మండలం, త్రిపురవరం గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి నేత పాలగిరి వెంకటసుబ్బారెడ్డి కుమారుడు పాలగిరి విజయసింహారెడ్డి గ్రూప్-2 లో ఉద్యోగం సాధించారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ లో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికైనారు.లివైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి శుక్రవారం ఉదయం త్రిపుర వరంలోని వారి స్వగృహంలో గ్రూప్-2 లో ఉద్యోగం సాధించిన పాలగిరి విజయ సింహారెడ్డికి శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించి, అభినందించి, హర్షం వ్యక్తంచేశారు. ఇంకా అత్యున్నత స్థాయికి చేరి, ఇంతకు మించిన ఉద్యోగం సాధించాలని రెడ్యశీ కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపీ నేతలు వైయస్సార్ సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర లకార్యదర్శి మహానంది గారి వినోద్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి బి.సి విభాగం జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైయస్సార్ సిపి ఎస్.సి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గుడిసెల లక్ష్మయ్య, ఏటూరు సర్పంచ్ నిమ్మకాయల చిన్నరెడ్డి, కొమ్మలూరు సర్పంచ్ పోతుల ఆదినారాయణ రెడ్డి, సన్న పల్లె మాజీ సర్పంచ్ తుమ్మలూరు ప్రభాకర్ రెడ్డి, త్రిపురవరం మాజీ సర్పంచ్ మీగడ కృష్ణారెడ్డి, వైయస్సార్ సిపి మిడుతూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు తప్పేట చంద్ర, ఏటూరు మాజీ సర్పంచ్ ఏనుగు రాజ గోపాల్ రెడ్డి, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత భూమి రెడ్డి రామచంద్రారెడ్డి, చాట్ల



విజయభాస్కర్, బీచర్ల తులసీశ్వర్ రెడ్డి, కాటయ్య గారి నాగ సుబ్బారెడ్డి, తుమ్మలూరు సుబ్బారెడ్డి, సోముల సుబ్బారెడ్డి, సమ్మటూరు నరసింహ, పుత్త వెంకటసుబ్బారెడ్డి, ఏటూరు కిరణ్ కుమార్, చాగం రెడ్డి మహేశ్వరరెడ్డి, భూమి రెడ్డి భీమారెడ్డి, ఉప్పుగుంట పల్లె రవి, గుర్రంపాటి మాధవరెడ్డి, గుర్రంపాటి భాస్కర్ రెడ్డి, వల్లూరు సురేష్ రెడ్డి, దండు బోయిన గంగన్న యాదవ్, చిన్న బోయిన ప్రతాప్ యాదవ్, గుర్రంపాటి రాజగోపాల్ రెడ్డి, మీగడ ప్రతాపరెడ్డి పెద్ద ఎత్తున పాల్గొన్న వైయస్సార్ సిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఖాజీపేటలో ఘనంగా గాంధీజీ వర్ధంతి



ఖాజీపేట మేజర్ న్యూస్ : ఖాజీపేట మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఖాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా షేక్ హాజీ గౌస్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సత్యం, అహింస గాంధీ జీవితానికి మూల సిద్ధాంతాలని తెలిపారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహ ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేశారని పేర్కొన్నారు. కొల్లాయి ధరించి, చేతిలో కర్ర పట్టి, నూలు వడుకుతూ, మురికివాడల శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ అన్ని మతాలు, కులాలు ఒక్కటేనని గాంధీ చాటారని అన్నారు. ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకమని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో చరిత్రకారులు షేక్ ఇంతియాజ్, కె జోసఫ్, ఎరికల్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న కడప కాంగ్రెస్ నేతలు




కడప టౌన్, మేజర్ న్యూస్: విజయవాడలో పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ సమక్షంలో జరిగిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు సంబంధించిన కీలక సమావేశంలో కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు ఎన్ డి విజయ్ జ్యోతి తో పాటు కాంగ్రెస్ కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం చేయబోయే యాత్ర గురించి, ఈ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత గురించి షర్మిలమ్మ వివరించడం జరిగింది. ఈ ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను ఎందుకు చేయాలి అంటే ఉపాధి హామీ పథకం ఉపయోగాలు ప్రజలకు తెలియజేయడం, దానిని తీసివేయడం వల్ల జరిగే పరిణామాలు ప్రజలకు వివరించడం జరుగుతుంది అని, ఈ యాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. తదుపరి సమావేశంలో సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అలాగే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు సంబంధించి పలు సలహాలు ఇవ్వగా సానుకూలంగా స్పందించిన వైఎస్ షర్మిల రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా అధ్యక్షులు, నగర అధ్యక్షులు పాల్గొనడంతో పాటు వివిధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# జాతిపితకు కాంగ్రెస్ పార్టీ నేతల నివాళి



కడప టౌన్, మేజర్ న్యూస్: నగరంలోని రెండవ గాంధీ విగ్రహం వద్ద ఉన్న జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి శుక్రవారం స్థానిక 31 డివిజన్ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రద్ధాంజలి ఘటించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్ముడి విగ్రహం వద్ద చేరుకున్న వారు గాంధీ అమర్ రహే, మహాత్మా గాంధీ జిందాబాద్ అంటూ నినాదాలు చేసి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ దేశం కోసం మహాత్మా గాంధీ ఎంతో త్యాగం చేశారని ఇప్పటికి ఆయన అడుగుజాడల్లో ప్రజానీకం నడుస్తున్నారన్నారు. గాంధీజీ జీవితమంతా ఆదర్శవంతమైనదన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ దేశం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను బలిదానం చేశారన్నారు అయితే దేశాన్ని ఏకతాటిపై తీసుకొచ్చిన ఘనత మహాత్మా గాంధీ దేనన్నారు. సత్యం అహింస వంటి వాటి ఆచరణతో మనిషి ప్రశాంతంగా జీవించవచ్చని మహాత్మా గాంధీ నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్చార్జీలు కమల్ బాషా, అమిత్, దినకర్, జవహర్ పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ఇక్కట్లు.

**అధిక రేట్లకు అమ్ముతున్నారని గగ్గోలు పెడుతున్న రైతులు.**





పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణ పరిసర ప్రాంతాల గ్రామాల రైతులు యూరియా కొరకు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని గోపికృష్ణ ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపులో యూరియా ఉందని సమాచారం రావడంతో రైతులు ఉదయం నుంచే బారులు తీరారు. ఒక ఎకరం పంటకు 50 వేల రూపాయల పెట్టుబడి పెట్టి యూరియా కొరకు పడికాపులు కాయవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యమే దీని కారణమని రైతులు వాపోతున్నారు. పట్టణంలోని ప్రైవేటు ఫర్టిలైజర్ షాపుల యజమానులు యూరియా ను అధిక ధరలకు అమ్ముతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఒక్కొక్క షాపు దగ్గర నుండి ఒక రైతుకు రెండు యూరియా మూటల కూపన్లు ఇవ్వడం వలన తగినంత స్టాకు లేకపోవడంతో కొంతమందికి రైతులకు మాత్రమే ఇవ్వడంతో, యూరియాకు వచ్చినటువంటి రైతులు నిరాశకు లోను అవుతున్నారు. పట్టణంలోని ప్రతి ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా నిల్వలు అధికంగా ఉన్నప్పటికీ డీలర్లు మాత్రం అధిక అమ్ముతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా బస్తా 270/- రూపాయలు ఉన్నప్పటికీ డీలర్లు దానిని 500/- రూపాయలకు అమ్మడం ఎంతవరకు సమంజసం అని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి రైతులకు తగినంత యూరియా ను సంబంధిత సచివాలయాలకు సరఫరా చేయాలని రైతులు విన్నవించుకుంటున్నారు.

# ఆఖిల భారత రెడ్డి సంఘములో ఇరువురుని నియామకాలు...

- వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాన విజయ భాస్కర్ రెడ్డి - పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులుగా మొలకల రఘునాథరెడ్డి

- ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి





దువ్వూరు, మేజర్ న్యూస్ : అఖిల భారత రెడ్డి సంఘం లో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులునారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘంలో ఇరువురుని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సాన విజయభాస్కర్ రెడ్డి ని వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పులివెందుల నియోజవర్గం లింగాల మండలానికి చెందిన , మొలకల రఘునాథరెడ్డి ని పులివెందుల నియోజవర్గం అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అని తెలిపారు. పదవులు పొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి, ఇతర రాష్ట్ర, జిల్లాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు

# రైతులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రైతులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గోపవరం పంచాయితీ లో వున్న శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు పోషణ యాజమాన్యం మరియు ఇతర అనుబంధ రంగాల అధికారులందరూ కూడా వారి వారి శాఖల స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు వారి శాఖ తరపున అందుబాటులో ఉన్న సేవలను పరిశోధనలను విస్తరణల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశు వైద్య విశ్వవిద్యాలయం ఉపకుల పతి డాక్టర్ జె.వి రమణ, ప్రత్యేక అతిథిగా ప్రొద్దుటూరు శాసనసభ సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, అతిథులుగా విశ్వవిద్యాలయ విస్తరణ విభాగపు సంచాలకులు డాక్టర్ శోభామణి, హైదరాబాదు నుంచి ఐసిఏఆర్ మాంస పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బసవ రెడ్డి, కడప వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సతీష్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి రామ శివ దీక్షిత్, కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట ప్రధాన శాస్త్రవేత్త బాలకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ రాజు కిషోర్ అలాగే కార్యక్రమం చైర్మన్ మరియు పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులకు రైతులకు అలాగే స్టాళ్లను ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారులకు అందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రైతులందరికీ కూడా ప్రతి శాఖ తరపున అందుబాటులో ఉన్నటువంటి సేవలు గురించి అందరూ వివరించారు.



అదేవిధంగా కార్యక్రమంలో కిసాన్ మేళా సందర్భంగా ప్రత్యేక పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అధిక శాతం ప్రజలు వ్యవసాయ, పాడి పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్నారని, వారంతా ప్రజలందరికీ ఆహారం అందిస్తున్నారని తెలిపారు. కాగా వ్యవసాయ రంగానికి కూడా శాటిలైట్ పరిశోధనలకు అందించే మేర బడ్జెట్ లో కేటాయింపులు చేస్తే మరింత ప్రయోజనకరమన్నారు. అనంతరం ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ రమణ మాట్లాడుతూ రైతులు వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, మత్స్య పరిశ్రమలకు అందించే సబ్సిడీ పథకాల వివరాలు తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పాల్గొన్న రైతులకు ఇన్ పుట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం



ఖాజీపేట మేజర్న్యూస్ : 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఖాజీపేట పరిధిలోని దుంపలగట్టు టోల్ ప్లాజా వద్ద ఉచిత ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ శ్రీ హోలిస్టిక్ ఆసుపత్రి, పుష్పగిరి కంటి వైద్య సంస్థ కడప వారి సహకారంతో ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు హెడ్ మదన్ మోహన్, రహదారి నిర్వహణ అధికారి నరిస్వర్ రెడ్డి సూచనల మేరకు ఈ శిబిరం నిర్వహించారు. ఖాజీపేట సీఐ వంశీధర్, టోల్ ప్లాజా మేనేజర్ చిరంజీవి కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణతో పాటు రహదారి భద్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వైద్య బృందం సాధారణ ఆరోగ్య పరీక్షలు, హృదయ సంబంధిత పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కెర పరీక్షలు, కంటి పరీక్షలు, రక్తదాన కార్యక్రమం వంటి విస్తృత సేవలు అందించింది ఈ కార్యక్రమం ద్వారా రహదారి వినియోగదారులు, సమీప గ్రామాల ప్రజలు, సంస్థ సిబ్బంది కలిపి మొత్తం112 మంది ఉచిత వైద్య సేవలు పొందారు. ఈ శిబిరం ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు రహదారి భద్రతపై చైతన్యాన్ని కలిగించడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సందర్శన



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : విద్యాభివృద్ధి అందరి బాధ్యతని జిల్లా ఉప విద్యాశాఖ అధికారిని మీనాక్షి అన్నారు. స్థానిక పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆమె కోరారు. ప్రణాళిక ప్రకారం విద్యార్థులు అన్ని సబ్జెక్టులు ఒక పద్ధతి ప్రకారం బాగా చదివి అందరూ అత్యధిక మార్కుల ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు, ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు పరీక్షల వరకు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండి బాగా చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలున్నాయా, వసతులపై ఆరా తీశారు. విద్యార్థుల చదువుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు తుపాకుల చంద్ర ఓబుల రెడ్డి లతోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ



**ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్:** అనిబీసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కెనరా బ్యాంక్ అసోసియేషన్, శశికళ ఎర్రచందనం ఆగ్రి ఫామ్స్, ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కెనరా బ్యాంక్ అధికారులు గంగ సుధాకర్, ప్రవీణ్, సిద్ధు, జోతిర్మయే, ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగి అయినా సుధాకర్ మాట్లాడుతూ దివ్యాంగులు స్వయం ఉపాధితో జీవించడానికి, చిరు వ్యాపారాలు చేసుకోవడానికి, బ్యాంకు నుండి సబ్సిడీ రుణాలు ఇప్పిస్తానని చెప్పారు. ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల కుటుంబాలలో పిల్లల చదువులకు సహాయ సహకారాలు అందిస్తానని , పుస్తకాలు కావాలంటే తన దృష్టికి తెలపాలని చెప్పారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు ఎప్పుడైనా ఆరోగ్యం బాగా లేకపోత హాస్పిటల్ కు రావాలని ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. రాష్ట్ర కన్వీనర్ దొడియం అఫ్జల్, చలపతిరావు ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ సహకారాలు సేవలు అందిస్తున్న డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, షేక్ ఖాదర్ వలీ కెనరా బ్యాంక్ అధికారులు గంగ సుధా కర్, ప్రవీణ్, జోతిర్మయే, పూలమాల వేసి షీల్డ్ కప్పు, అందించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం సభ్యులు ,ఖాజా మొహిద్దీన్ అబ్దుల్ రషీద్, సంజు కుమార్ , సావిత్రి, చంద్రకళ, డిస్కో రమణ పారిశుద్ధ్య కార్మికుడు ఇసాక్, పాల్గొన్నారు.

# ఆర్. ఎస్. ఎఫ్. బైక్ యాత్రను జయప్రదం చేయండి

## రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: రాయలసీమ సమగ్రావృద్ధికై, విద్య, వైద్యం, ఉపాధి కోసం తలపెట్టిన ఆర్ఎస్ఎఫ్ బైక్ యాత్రను జయప్రదం చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరమ్ (ఆర్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన బైక్ యాత్ర కరపత్రాలను జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంశీ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధి లో కడప ఉక్కు పరిశ్రమ కీలకమని, ఇది పూర్తి అయితే సామర్థ్యాన్ని బట్టి 10 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. దాని వలన ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు ఇక్కడే ఉపాధి దొరికి బయటి ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. అదే విధంగా కడప బెంగళూరు రైల్వే లైన్ నిర్మాణం పూర్తి కావడం వలన మెట్రో పాలిటన్ సిటీ అయిన బెంగళూరుకు కడప నుండి రవాణా సులభతరం అయ్యి విద్యార్థులకు, ఉద్యోగస్థులకు, వ్యాపారస్థులకు, ఇక్కడి వ్యవసాయ ఉత్పత్తులకు, వైద్య అవసరాలకు ఇది ఎంతో ఉపయోగపడి ఈ ప్రాంతం అభివృద్ధికి కీలకంగా ఉంటుందన్నారు. వీటి పైన ప్రభుత్వ దృష్టికి తీసుకు పోతామని తెలిపారు..

# షబేబరాత్‌కు ఏర్పాట్లు చేయాలని వినతి



కడప టౌన్, మేజర్ న్యూస్: ఫిబ్రవరి మూడో తేదీన షబేబరాత్ (పెద్దల పండుగ) కు కబరస్తాన్ లో మౌలిక వసతులు కల్పించాలని జెకె జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ పటాన్ ఖాదర్బాషా వారి ఆధ్వర్యంలో కడప నగరపాలక మేయర్ పాకా సురేష్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కడప నగరంలోని యాకుబ్ సాహెబ్,నకాష్, చిలకల బావి ముస్లిం శ్మశానవాటికను పరిశీలించి మంచినీటి సరఫరా. శానిటేషన్ తాగునీటి పైపులైన్ల వద్ద అపరిశుభ్రంగా ఉండటంతో వెంటనే క్లీన్ చేయించాలని.,నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించాం. శ్మశాన వాటికలో చిల్లచెట్లు పెరిగి ఉండటంతో వెంటనే తొలగించాలని చెప్పాం. ముస్లిం సోదరులు షబేబరాత్ ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని వారు తెలిపారు.

# ఆజాద్‌నగర్‌లో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

## "కుష్టు వ్యాధి నయం అయ్యే వ్యాధి - వివక్షను ముగిద్దాం" : అధికారులు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** వై.ఎస్.ఆర్. కడప జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పలు ప్రజారోగ్య కార్యక్రమాలు నిరంతరంగా అమలు అవుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం పీహెచ్‌సీ సి.కె. దిన్నె పరిధిలోని ఆజాద్‌నగర్ సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా "స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం"పై గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. జనవరి 30 నుండి ఫిబ్రవరి 13, 2026 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం కుష్టు వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం, వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించడం, అలాగే కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల సమాజంలో ఉన్న వివక్షను నిర్మూలించి వారి గౌరవాన్ని కాపాడడమేనని అధికారులు వివరించారు. డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ, కుష్టు వ్యాధి బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి అని, ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా అందిస్తున్న ఎం.డి.టి మల్టీ మందులతో కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని, చికిత్సను మధ్యలో ఆపకుండా పూర్తి కాలం తీసుకోవాలని సూచించారు. ప్రారంభ దశలో గుర్తిస్తే శాశ్వత వైకల్యాలను పూర్తిగా నివారించవచ్చని చెప్పారు. డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ, చర్మంపై తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు, మచ్చలపై స్పర్శ తగ్గడం, చేతులు--కాళ్లలో నరాల బలహీనత, వేళ్ల వంకరలు, కళ్ల సమస్యలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ గ్రామ సభకు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర , ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మనోహర్ , పీఎంఓ సుబ్బారాయుడు , డీపీఎంఓ లక్ష్మీనారాయణ , ఎంపీహెచ్ఎస్ జనార్ధన్ , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

## అధ్యక్షుడు భూపాలం రాఘవ, వనిత క్లబ్ అధ్యక్షురాలు కోటేశ్వరమ్మ



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణ వాసవి క్లబ్ మరియు వనితక్లబ్ వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యొక్క 78వ వర్ధంతి సందర్భంగా మైదుకూరు రోడ్ లోని ఉన్న మహాత్మా గాంధీ యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ తన ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ పరిపాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేయాలనే దృఢ సంకల్పముతో అనేక సత్యాగ్రహాలు చేయడం తద్వారా అదేవిధంగా నేటి రోజున దినే చర్యలో భాగంగా వెళ్తుండగా జాతిపిత మహాత్మా గాంధీని గాడ్సే అనే దుర్మార్గుడు తన తుపాకీతో మహాత్మా గాంధీ జాతిలేది కాల్చగా ఆయన అక్కడే ఒరిగి ప్రాణాలు అర్పించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. నాటి ఆయన ప్రాణ త్యాగ ఫలితమే నేడు భారతదేశం లోని ప్రజలు బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొంది భారతదేశ కీర్తి పతాకాన్ని ఎగరవేశారన్నారు. ఈ కార్యక్రమం నందు వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ పిఎస్టీలు ×జుజ అధికారి కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ జిల్లా సెక్రటరీ కుప్పం వెంకట సుబ్బారావు కొప్పరపు వైభవ ప్రసాద్ చాటకొండు వెంకటసుబ్బయ్య మేధాహల్ భార్గవ్ అనుమలశెట్టి సిద్ధయ్య పెసల సుధాకర్ చింతకుంట ధనలక్ష్మి గార్లు మరియూ వాసవిక్లబ్ సభ్యులు అదేవిధంగా ఆర్యవైశ్య వర్ధక సంఘం మాజీ కమిటీ సభ్యులకు కూడా పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరంపధచారులకు దాతలు సహాయ సహకారాలతో వడ మరియు పాయసం అందిచారు. ఈ కార్యక్రమకు పాల్గొన్న వారికి మరియు సహకరించి జయప్రదం చేసిన వారికి మా ధాన్యవాదాలు తెలిపినవాసవిక్లబ్ బద్వేల్ అధ్యక్షుడుభూపాలం రాఘవేంద్ర కార్యదర్శి చిందుకూరి వెంకటరమణకోశాధికారి బైసాని సుమంత్ వనితాక్లబ్ బద్వేల్ అధ్యక్షురాలు చాటకొండు కోటేశ్వరమ్మచిప్పగిరివెంకటసుబ్బమ్మ బచ్చు పార్వతమ్మ వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ వర్ధంతి సందర్భంగా జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా ర్యాలీ

## దేశభక్త జైభారత్ సంస్థ సేవలు ప్రశంసనీయం

## పులివెందుల అర్బన్ సీఐ సీతారామిరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను పరిరక్షించేందుకు జాతీయసమైక్యత, మతసామరస్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, విశ్వమానవ సోదరభావం పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా అహర్నిశలు శ్రమిస్తున్న జైభారత్ స్వచ్ఛందసంస్థ సేవలు ప్రశంసనీయమని, హిందూ – ముస్లిం సమైక్యత కొరకు సంస్థ చేపట్టిన కార్యక్రమాలు దేశ లౌకిక వాదాన్ని పటిష్టపరిచే విధంగా, దేశఔన్నత్యాన్ని చాటే విధంగా ఉన్నాయని, మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా, అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, దివ్యాంగులతో సమైక్యతార్యాలీ నిర్వహించి, వారికి చేయూ తనందించడం అభినందనీయమని, జైభారత్ సంస్థ రాష్ట్రఅధ్యక్షులు విశ్వధర్మ ఓబులేసు సేవలు అమూల్యమైనవని పులివెందుల అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతిని పురస్క రించుకొని, జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనం నుండి దివ్యాంగులు, స్వచ్ఛంద సేవకులు సమైక్యతా ప్రదర్శన నిర్వహించి, పూలంగళ్ళ సర్కిల్లో దేశ ఐక్యత కోసం ప్రాణా లర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం నినాదాలు చేస్తూ, నాలుగు రోడ్ల కూడలిలోని గాంధీ సర్కిల్లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనని వాళులు అర్పించి, భారతదేశ అఖండత, సమగ్రత కొరకు పాటుపడతామని ప్రతిన పూనారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అర్బన్ సీఐ సీతారామిరెడ్డి చేతుల మీదుగా జై భారత్ సంస్థ సభ్యులు దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు అందించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, జై భారత్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బ్రాహ్మణ పల్లె విశ్వధర్మ ఓబులేసు, కార్యవర్గ సభ్యులు మహబూబ్ బాషా, భరత్, షేక్ వలి, సూర్యసేన్, గంగరాజు, శివయ్య, మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వి ఘనంగా నివాళులు.. అవోపహాధ్యక్షుడు నూకల రెడ్డయ్య



బద్వేల్ మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ 78వర్ధంతి సందర్భంగా బద్వేల్ అవోపా ఆధ్వర్యంలో శుక్రవారం మైదుకూరు రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులుఅర్పించినారు. ఈకార్యక్రమంలో అవోపాఅధ్యక్షులు శ్రీ నూకల రెడ్డయ్య ట్రెజరర్ తులసిసుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షులు కొంజేటి వెంకటసుబ్బారావు జాయింట్ సెక్రెటరీ విశ్వనాధ0శ్రీరాములు వడ్లపూడి నాగభూషణం మరియూయాదాల సుబ్బారావు లైన్మెన్ పాల్గొన్నారు. తదితరులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

## జగన్‌ను కలసిన వైసీపీ యువ నేత శివారెడ్డి..!



దువ్వూరు, మేజర్ న్యూస్: విజయవాడ నుంచి బెంగళూరుకు విమానంలో వెళుతున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డిని కడప జిల్లా దువ్వూరు మండలం చిన్నసింగనపల్లె గ్రామానికి చెందిన వైసీపీ యువ నాయకులు అమ్మిరెడ్డి శివారెడ్డి కలిశారు. శుక్రవారం విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్ లో విమానం ఎక్కిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని శివారెడ్డి కలిసి కరచాలనం చేశారు. ఈ సందర్భంగా జగన్ ఆయనను భుజం తట్టి,వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికి రావడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అందుకు శివారెడ్డి స్పందిస్తూ తాము శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పని చేస్తామన్నారు. తనకు ధైర్యం ఇచ్చి అభివాదం చేసిన జగన్ రెడ్డి కి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇస్రో స్పేస్ సెంటర్‌ను సందర్శించిన విశ్వం ఈసీఈ విద్యార్థులు



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి సమీపంలో గల విశ్వం ఇంజినీరింగ్ కళాశాల,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగానికి చెందిన విద్యార్థులు తమ పాఠ్యాంశాలలో భాగంగా ఇటీవల కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో ఉన్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)కి చెందిన సారాభాయి విక్రమ్ స్పేస్ సెంటర్‌ను విద్యా పర్యటనగా సందర్శించారు. ఈ పర్యటనలో విద్యార్థులకు ప్రయోగ వాహనాల రూపకల్పన,ఉపగ్రహ సాంకేతికత,రాకెట్ ఇంజిన్ల అభివృద్ధి,కమ్యూనికేషన్ వ్యవస్థలు,నియంత్రణ వ్యవస్థలు వంటి అనేక ఆధునిక సాంకేతిక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అక్కడి శాస్త్రవేత్తలు మరియు ఇంజినీర్లు విద్యార్థులతో నేరుగా మమేకమై,భారత అంతరిక్ష కార్యక్రమాల ప్రగతి,భవిష్యత్ అంతరిక్ష ప్రయోగాల లక్ష్యాలు,పరిశోధనలో అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులు ప్రయోగశాలలు,పరిశోధన విభాగాలు,నమూనా కేంద్రాలను సందర్శించి,పాఠ్యపుస్తకాలలో నేర్చుకున్న సిద్ధాంతాలను ప్రత్యక్ష అనుభవంతో అనుసంధానించుకునే అవకాశం పొందారు. ఈ సందర్శన విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడంతోపాటు,అంతరిక్ష రంగంలో వృత్తి అవకాశాలపై స్పష్టతనిచ్చింది. ఈ విద్యా పర్యటన విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు,విజ్ఞాన దృష్టి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని కళాశాల యాజమాన్యం,ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ బి.సురేష్ బాబు మరియు అధ్యాపక బృందం అభిప్రాయపడ్డారు. భవిష్యత్తు లో కూడా ఇలాంటి విద్యా పర్యటనలను నిర్వహించి,విద్యార్థులకు పరిశ్రమలతో అనుసంధానమైన ప్రాయోగిక జ్ఞానం అందించనున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ గౌస్ బాషా తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని ఇంజనీరింగ్ విభాగాల నందు జరుగుచున్నవని,ఇండస్ట్రియల్ పర్యటనల ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు ఉపయోగించుకుంటున్నారని తెలియజేశారు.

## అఖిలభారత రెడ్డి సంఘంలో పలువురి నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి ..!



అట్లూరుమేజర్ న్యూస్ : అఖిలభారత రెడ్డి సంఘంలో రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన దేవి రెడ్డి తులసి రెడ్డినీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా, బద్వేలు మున్సిపాలిటి పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన ఊరు బిండి తిరుపతిరెడ్డి (మహేష్) ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బద్వేలు పట్టణానికి చెందిన నరమల పెంచల్ రెడ్డి బద్వేలు మున్సిపాలిటీ అధ్యక్షులుగా, బి. మఠం మండల అధ్యక్షులుగా పూల చెన్నుపల్లె పల్లె గ్రామానికి చెందిన బద్వేలు వెంకటసుబ్బారెడ్డి, అట్లూరు మండల అధ్యక్షులుగా అరవ భాస్కర్ రెడ్డి, బి కోడూరు మండల అధ్యక్షులుగా పెద్దిరెడ్డి రమణారెడ్డినీ శుక్రవారం మధ్యాహ్నం వారి కార్యాలయంలో నియామక పత్రాలు అందజేసి వారిని నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘం లో పదవులు చేపట్టిన ప్రతి ఒక్కరూ వారి శక్తి మేర కృషి చేసి సంఘాన్ని అభివృద్ధి చేయాలని అదేవిధంగా మీ యొక్క నాయకత్వంలో రెడ్డి సామాజిక వర్గాన్ని మరింత బలోపేతం చెందుటకు కృషి చేస్తూ ఐకమత్యంగా ఉండే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు అనంతరం పదవులు చేపట్టిన పలువురు మాట్లాడుతూ అఖిలభారత రెడ్డి సంఘం అభివృద్ధికి, బలోపేతానికి మా శాయశక్తుల కృషి చేస్తామని మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు నారు పల్లె జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు, మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు

## బ్రహ్మోత్సవాలలో కడప ఎంపీ





పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ లో వెలసిన శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం వెంకటేశ్వర స్వామిని కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి దర్శించుకున్నారు. సందర్భంగా ఆలయ అర్చకులు కడప ఎంపీ వైస్ అవినాష్ రెడ్డికి మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్ కుటుంబ సభ్యుల పేరు మీద వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వారు వెంకటేశ్వర స్వామి భక్తులను ఆప్యాయంగా పలకరించారు. ముందుగా బాకరాపురంలోని ఎంపీ నివాసంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించి చర్యలు తీసుకుంటాం అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ లు నాటకాలు ఆడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు రామలింగారెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప మాజీ నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతురు రసూల్ వైఎస్ఆర్సిపి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి దేరంగుల చంద్రమౌళి కడప జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కార్తీక్ రవికుమార్ టెంకాయల శ్రీనివాసులు రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆర్యవైశ్య సంఘ సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీవారి భక్తులకు భోజనం ఏర్పాటు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆశీస్సులతో శివాలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 5వ సారి ప్రొద్దుటూరు నుండి తిరుమలకు పాదయాత్రకు వెళ్ళే శ్రీవారి భక్తులను 3 వ రోజు ఒంటిమిట్ట దాటిన తర్వాత కలుసుకొని శ్రీవారి భక్తులకు భోజనం వడ్డించి తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, నంద్యాల హరినాథ్ రెడ్డి, యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుధాకర్, వద్ది ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక అవోపా ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో అహింస మార్గంలో దేశాన్ని నడిపించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలు, త్యాగలపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో అవోపా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాయింట్ కలెక్టర్ నిధి మీనాతో - ఎమ్మెల్యే భేటీ

### మర్యాదపూర్వకంగా కలిసిన పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..




కమలాపురం మేజర్ న్యూస్ : కడప కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కడప జాయింట్ కలెక్టర్ నిధి మీనాను శుక్రవారం కమలాపురం శాసనసభ్యులు పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా జిల్లా పరిపాలన, ప్రజల సంక్షేమానికి సంబంధించిన సాధారణ అంశాలపై పరస్పరం మాట్లాడుకున్నారు, అనంతరం జాయింట్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు..

## క్యాట్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్ :** స్థానిక బొల్లవరంలోని శ్రీ చైతన్య ఐకాన్ అండ్ సి-బ్యాచ్ విద్యార్థులు, క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభచూపారు. శుక్రవారం ఈ సందర్భంగా పాఠశాల ఎజిఎం. నాగిరెడ్డి మాట్లాడుతూ,ఈ సంవత్సరం క్యాట్ లెవెల్-2 లో 208 మంది విద్యార్థులు విజయం సాధించారన్నారు. వారిలో 29 మంది నగదు బహుమతి 45 వేల రూపాయల పెద్ద మొత్తాన్ని సాధించారని తెలిపారు. పథకాలు మరియు ప్రశంసా పత్రాలు 130 మంది, ప్రశంసా పత్రాలు 44 మంది సాధించారన్నారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హైందవి, కోఆర్డినేటర్ మురళీధర్ రావు, ఐకాన్ ఇంచార్జ్ సుధాకర్, సి బ్యాచ్ ఇంచార్జ్ నాగేంద్ర, డిన్ వినయ్, ప్రైమరీ ఇన్చార్జి వరలక్ష్మి, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని ఇంతటి విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు.

## సిఆర్పిఎఫ్ జీడీ కానిస్టేబుల్‌గా ముగ్గురు ఎస్వీడిసి విద్యార్థులు ఎంపిక



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు శ్రీనాథ్ రెడ్డి, బెన్వర్ వరప్రసాద్, వికాస్ సిఆర్పిఎఫ్ జీడీ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. వీరు డిగ్రీ చదువుతున్న సమయంలోనే ఎన్సిసి శిక్షణ పొందడం జరిగింది ఈ శిక్షణ వారు ఉద్యోగం తెచ్చుకునేటందుకు ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ, డైరెక్టర్ పృథ్వీనారాయణ, కోఆర్డినేటర్ గౌరీ శంకర్, టైక్వాండో మాస్టర్ శ్రీనివాసులు వారిని అభినందించారు.

## నేడు ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ

### కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం కావున ఒకరోజు ముందుగానే రేపు అనగా 31/01/2026 తేదీన సామాజిక భద్రత పెన్షన్ ల పంపిణీ జరుగును అని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. లబ్ధిదారులందరూ అందుబాటులో ఉండి ఇంటి వద్దనే అందించే సేవల ద్వారా పెన్షన్ పొందగలరనికోరడమైనది ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

### సీసీ రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని కడప ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. కడప నగర అభివృద్ధిలో భాగంగా 13వ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ రోడ్డు నంబర్ 20ఇ మరియు 20ఏ2 లలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మాధవి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి ముఖ్య అతిథులుగా హాజరై, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వివేకానంద నగర్ వాసుల కోరికైన ఈ సీసీ రోడ్ల నిర్మాణాన్ని నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ్, చక్రి, శంకర్ రెడ్డి, అంకయ్య, వంశీ, శ్రీనివాస మూర్తి, గంగాధర్, కిరణ్,దామోదర్ రెడ్డి,శ్రీనాథ్, స్థానిక డివిజన్ నాయకులు, మున్సిపల్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో వివేకానంద నగర్ నివాసితులు పాల్గొన్నారు.

## పుష్పగిరి ఘనతను తెలుసుకున్న - మైదుకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు

### దక్షిణకాశీ పుష్పగిరిలో విద్యార్థులకు చరిత్ర పాఠం..





**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన పంచనది క్షేత్రం పుష్పగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని మైదుకూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు గురువారం సందర్శించారు, విద్యార్థుల్లో మన ప్రాంత చరిత్ర, పుణ్యక్షేత్రాల విశిష్టతపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ విద్యా యాత్ర నిర్వహించారు, ఈ కార్యక్రమం రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది, పుష్పగిరి క్షేత్ర చారిత్రక ప్రాధాన్యత, ఆలయ విశిష్టత, కుడ్య శిల్పాల ప్రత్యేకతలను విద్యార్థులకు ఆయన సవివరంగా వివరించారు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలోని ప్రతి కుడ్య శిల్పాన్ని పరిశీలిస్తూ, వాటిలోని రామాయణం, మహాభారత ఇతిహాస ఘట్టాలను సుమారు రెండు గంటల పాటు విద్యార్థులకు వివరిస్తూ పుష్పగిరి గొప్పతనాన్ని తెలియజేశారు, ఈ సందర్భంగా బొమ్మిశెట్టి రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మన ప్రాంత చరిత్ర, ఆలయాల విశిష్టతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు, విద్యార్థులు ఎంతో ఆసక్తితో ఆయన చెప్పిన విషయాలను విని, కుడ్య శిల్పాలకు సంబంధించిన ప్రశ్నలకు చక్కగా సమాధానాలు ఇచ్చారని తెలిపారు, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, రానున్న రోజుల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తానని చెప్పారు, విద్యార్థుల సందర్శన కోసం బస్సు సౌకర్యాన్ని శ్రీ సాయి స్కూల్ యజమాని తవ్వా ఓబుల్ రెడ్డి కల్పించారు, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంగా పులిహోరను మైదుకూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇలియాస్ అహమ్మద్, పూర్వ హెచ్‌ఎం గోశెట్టి రామ్మోహన్ అందించారు, ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి సహకరించిన జిల్లా విద్యాధికారి షంషుద్దీన్‌కు రచయిత బొమ్మిశెట్టి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ విద్యా యాత్రలో 68 మంది విద్యార్థులతో పాటు గణిత ఉపాధ్యాయులు ఆనందరావు, ఆంగ్ల ఉపాధ్యాయులు స్వర్ణలత, పద్మజ, రమాదేవి, హిందీ ఉపాధ్యాయురాలు మాధవిలత, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ విశ్వం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే చర్యలు తప్పవు

### టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు,మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలోని ఆయా నియోజక వర్గాల్లో ప్రజా సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు చదిపిరాల్ల భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జిల్లాలోని ఆయా నియోజక వర్గాల నుంచి వచ్చిన ప్రజలతో భూపేష్ రెడ్డి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతుల స్వీకరించి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లో సంప్రదించారు. ప్రజలను పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిప్పుకోరాలని ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని అధికారులకు సూచించారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, ధనికులు అన్న తేడా లేకుండా, ఏ పార్టీ వారు వచ్చినా పార్టీలకతీతంగా ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూటమి నాయకులుపాల్గొన్నారు.

## జివిఆర్ ఉచిత బలిజ కుల వివాహ పరిచయ వేదిక

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** పట్టణంలో బలిజ వంశీయుల సహకారంతో ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం స్థానిక కెఎస్సార్ అండ్ సిఆర్సీ బలిజ సంఘం కళ్యాణ మండపం నందు ఉచిత బలిజ కుల వివాహ పరిచయ కార్యక్రమమాన్ని ఏర్పాటు చేసినట్లు జివిఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదిక నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం చంద్రశేఖర్ తెలిపారు. గత 5 సంవత్సరాల నుండి ఈ వేదిక ద్వారా పెళ్ళికాని యువతీ యువకులకు వివాహాలు చేయటానికి వివాహ పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఈ ఉచిత వివాహ పరిచయ వేదిక ద్వారా దాదాపు కొన్ని వందల పెళ్ళివేడుకలు జరిగి వుంటాయని తెలిపారు. జివిఆర్ గ్రూప్స్ నందు దాదాపు 3000 మంది సభ్యులు వున్నారని, ఇంకా గ్రూపులో సభ్యులు కాని వారు చేరాలని, చేర్పించాలని సూచించారు. అభ్యర్థులు ఆదివారం ఉదయం 9 నుండి 12 లోపు రిజిష్టరు చేయించుకోవాలని, ఉదయం 9 గంటల నుండి 4గంటల వరకు వధూవరుల పరిచయ కార్యక్రమం ఉంటుందని, మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు భోజన కార్యక్రమం, తిరిగి 4 గంటల వరకు అభ్యర్థులకు కౌన్సిలింగ్ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. అభ్యర్థులు వారి యొక్క బయోడేటా, కార్డుసైజు ఫోటోతో హాజరు కావాలని సూచించారు. ఎటువంటి కమీషన్లు లేకుండా ఉచిత మధ్యవర్తిత్వంతో తల్లిదండ్రుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

## మెరిసిన ముత్యాలు

### ఇద్దరూ ఎక్సైజ్ ఎస్సైలు, ఒకరు డిప్యూటీ తహసీల్దార్ గా ఎంపిక

### గ్రూప్-2 ఫలితాల్లో శ్రీచైతన్య పూర్వ విద్యార్థుల ప్రతిభ

### హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి



డి.దినేష్ కుమార్ రెడ్డి(2008)



జీ. దినేష్ కుమార్ రెడ్డి(2014)



ఎన్.వి.అజయ్(2014)

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులైన గంగవరం దినేష్ కుమార్ రెడ్డి(2014 బ్యాచ్), దేవిరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి(2008), నూనె వెంకట అజయ్(2014)లు తమ ప్రతిభను చాటుకున్నారు. జీ.దినేష్ కుమార్ రెడ్డి, డి.దినేష్ రెడ్డిలు ఎక్సైజ్ ఎస్సైలు, ఎన్.వి.అజయ్ డిప్యూటీ తహసీల్దార్ గా ఎంపికయ్యారు. వీరు ముగ్గురు స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్నారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం కలిగి ఉంటే ఎదైనా సాధించవచ్చని ఆ పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. తమ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులకు ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. వీరి విజయాన్ని ప్రస్తుత విద్యార్థులు స్ఫూర్తితో ముందుకెళ్లి భవిష్యత్ లో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరచి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ రమణప్ప సత్రం పాఠశాలలో ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల కు చెందిన ఫిజియోథెరపీ వైద్యులు శరత్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపకు చెందిన వైద్య నిపుణులైన విద్యాసాగర్ పులివెం దులలోని ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని వైద్య శిబిరంలో ఎముకలకు సంబంధించి మోకాళ్ల నొప్పులు నడుము నొప్పులు మెడ నొప్పులు ఉన్న ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల లోని ఫిజియోథెరపీ డాక్టర్ అయిన శరత్ బాబు కోరారు.

# తిరుపతి లడ్డులో కల్తీ జరిగిందని సిట్ తీర్పు తెలియదా

## మీ ప్రభుత్వంలో తప్పులు చేసి మాపై రుద్దడం సిగ్గుచేటు

## మార్కెట్ యార్డ్ చైర్మన్ సింగం రెడ్డి నాగేశ్వర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూలో కల్తీ జరిగిందని సిట్ - అధికారులు తేల్చి చెప్పడం వైసీపీ నాయకులకు తెలియదా అని జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ చైర్మన్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి తో కలిసి మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్రెడ్డి మాట్లాడుతూ రామ సుబ్బారెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఉండి జమ్మలమడుగు నియోజక వర్గం ప్రజలకు ఏం చేశారో సూటిగా చెప్పాలని ప్రశ్నించారు. తిరుమలలో లడ్డు కల్తీ చేసిన పాపానికి వైసీపీ 11 సీట్లకు పరిమితం అయిందని, వచ్చే ఎన్నికల్లో జీరో సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. వైసీపీ నాయకులు తమ ప్రభుత్వం ఉన్నంతకాలం చేసిన అరాచకాలకు వెంకటేశ్వరస్వామి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ఇప్పుడు వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జగన్మోహన్ రెడ్డి మళ్ళీ పాదయాత్ర చేస్తా అంటున్నారు. మీరు పాదయాత్ర కాదు కదా మోకాళ్ల యాత్ర చేసిన కూడా మిమ్మల్ని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు దోచుకుని ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర



కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఇప్పటికైనా తమ ప్రభుత్వంలో చేసిన తప్పులు ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేవలం తమ ఉనికి కోల్పోతున్నామని టిడిపి నాయకులు కుటుంబంపై బురద చెల్లడం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నతోట శ్రీను, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, పురుషోత్తం రెడ్డి, సుద్దపల్లె కాటసాని భయపురెడ్డి, ఆవుల తిమ్మారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే ఆర్థిక బకాయిలను చెల్లించాలి ఎస్టియు



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** ఎస్టియు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎస్టియు మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండల డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ ను వెంటనే నియమించాలని, 30 శాతం తగ్గకుండా ఐ ఆర్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డి ఏ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్ ఈశ్వరయ్య లతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరాజు, రీజినల్ కన్వీనర్ రమణయ్య, మండల ఆర్థిక కార్యదర్శి విజయ నరసింహారాజు జిల్లా కౌన్సిలర్లు మల్లేశ్వర్ రెడ్డి ,బికె సురేష్ ,మీర్ సాబ్ ,నారాయణ ప్రసాద్, ఎస్టియు సీనియర్ నాయకులు హజరత్ రెడ్డి, మనోహర్, రామతీర్థప్రసాద్, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, ప్రభాకర్, గురు ప్రతాప్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కొండయ్య, అంకన్న,భగవాన్,వీరయ్య, బాలరాజు, వెంకటసుబ్బయ్య, జమీర్, మహిళా కన్వీనర్ శ్రీదేవి, కో కన్వీనర్ అపర్ణ,వరలక్ష్మి,సుజాత, నాగలక్ష్మి, పద్మలత, రాజమ్మలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది

# ఏరువ పెద్దయ్య స్వామి తిరుణాల ఉత్సవాలు



**కలసపాడు మేజర్ న్యూస్** కలసపాడు మండలంలోని పాత రామాపురంలోని సగిలేరు ఒడ్డున వెలసిన ఉన్న శ్రీ ఏరువ పెద్దయ్య పెద్దయ్య స్వామి ఆలయంలో తిరుణాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు నిర్వాహకులు తెలిపారు. లి తిరుణాల సందర్భంగా భజన కోలాటం సాంస్కృతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కుమారుడు పోతులూరయ్య స్వామి ప్రియ శిష్యుడు గా గుర్తింప బడిన" పెద్దయ్య స్వామి " జీవసమాధి అయినప్పటి నుండి నేటి వరకు ప్రతి ఏటా శ్రీ ఏరువ పెద్దయ్య స్వామి వారసులు స్థానికులు, భక్తులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ అని ఆలయ పీఠాదిపతి యేరువ చిన్న పెద్దయ్య వివరించారు. ఈ తిరుణాలకు గ్రామస్తులు ఇతరులు చాలామంది సహకరించారు. ఏరువ పెద్దయ్య స్వామి తిరుణాలకు వచ్చిన భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేశారు.

# కడప జిల్లా వాలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ రెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు నియోజకవర్గం జివి సత్రంకు చెందిన నల్లపురెడ్డి ప్రశాంత్ రెడ్డిని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా వాలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమింపడం జరిగింది. శుక్రవారం కడప జిల్లా పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శాలువా, పూలమాలతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో బండి వీరారెడ్డి,ఉదయ్ కుమార్ రెడ్డి, శివ ప్రసాద్, చందు, ఇస్మాయిల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రమేష్‌పై దాడి అమానుషం

## యుద్ధప్రాతిపదికన దోషులపై చర్యలు తీసుకోవాలి- పోలీసులు అలసత్వం వహిస్తే తీవ్ర పరిణామాలు

## ఎదురూరు బాబు, ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి

**కడప మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా బొంది మడుగుల గ్రామంలో చోటుచేసుకున్న అన్యాయ ఘటనపై న్యాయపోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్-ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీఎం రమేష్‌పై జరిగిన దాడి అమానుషమని, ఇది అత్యంత హేయకరమైన చర్యగా ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు తీవ్రంగా ఖండించారు. గ్రామంలో ఒక వ్యక్తికి జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని పోరాటం చేస్తున్న సందర్భంలో, స్థానికంగా కొందరు యువకులు రమేష్ అన్నపై దారుణంగా దాడి చేశారని ఆయన తెలిపారు. ట్రాక్టర్‌తో గుద్ది, రాడ్లతో కొట్టడం వంటి ఘటనలు ప్రజాస్వామ్య సమాజంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ దాడి ఘటనను మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి (ఎమ్మార్పీఎస్-ఎస్) తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సమస్య మరింత పెద్దదయ్యేలోపే పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి, దోషులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసు యంత్రాంగం అలసత్వం వహిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్-ఎస్ జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు మాట్లాడుతూ, ఈ ఘటనపై



రాష్ట్రవ్యాప్తంగా దళితులంతా ఐక్యంగా ఉద్యమించే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇటువంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు తక్షణమే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# దొంగతనాలపై జాగ్రత్తగా వుండాలి - రూరల్ సీఐ నాగభూషణ్

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** రూరల్ సీఐ యం.నాగభూషణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పిఎన్ ఆర్ ఎస్టేట్‌లో కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. జాగ్రత్త దొంగలు గమనిస్తున్నారు మీ భద్రత మీ చేతుల్లోనే ఉంది, అప్రమత్తతే మీ భద్రత" అనే నినాదంతో ప్రొద్దుటూరు పట్టణంలోని పిఎన్ఆర్ ఎస్టేట్లో దొంగతనాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు రూరల్ సీఐ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రస్తుతం బంగారం ధరలు పెరిగిన నేపథ్యంలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్, ఇంటి దోపిడీలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని కాలనీ ప్రజలు, ముఖ్యంగా ఇంటి వద్ద ఉండే మహిళలు, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటికి బలమైన తాళాలు ఏర్పాటు చేయాలని కుక్కలు పెంచడం ద్వారా అప్రమత్తత వీలైతే ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే బంగారం, వెండి ఆభరణాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. చిక్కు వెంట్రికలు, అమ్ముతాం అని చెప్పి ఇంటింటికి తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గమనించి, రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కాలనీలో వీధుల్లో



వాకింగ్ చేసే సమయమలో బైకుల్లో వచ్చి మహిళల మెడలో ఉన్న చైన్లు లాక్కొని పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు మరో పట్టణాలు లేదా గ్రామాలకు వెళ్తున్నప్పుడు, ఎల్ హెచ్ ఎం ఎస్ ఉపయోగించి తాము ఉన్న ప్రదేశం, లొకేషన్ మరియు ప్రయాణ వివరాలు పోలీస్ కి అందజేయాలని సూచించారు. అనుమాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసుల కు తెలియ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూర్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమంలో నిర్వహించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు మేజర్ న్యూస్ : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శుక్రవారం ప్రొద్దుటూరు నందలి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజలు తమ సమస్యల గురించి నేరుగా వినతులు సమర్పించగా వాటిపై వేగవంతమైన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అందించగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

